



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 22-4-2025 పేజీలు: 15

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# కూటమికి కొత్త చిక్కులు




- మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నిక లాంఛనమే!
- 26న డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మాన ఓటింగ్
- ఈలోగానే రాజీనామా చేసే యోచనలో జియ్యాని?
- టీడీపీ నుంచి గంధం ఆశలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

అనుకున్నట్లుగానే మేయర్ పీఠం కూటమి సొంతమైంది. టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు మేయర్ పీఠాన్ని అధిరోహించడం దాదాపుగా ఖరారైపోయింది. ఇప్పటి వరకు బాగానే ఉన్నప్పటికీ.. డిప్యూటీ మేయర్ పదవి విషయంలో కూడా కూటమిలో కొత్త చిక్కులు తెచ్చే పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకే ఒక్క డిప్యూటీ మేయర్ పదవి కోసం పది మంది ఆశావహులు పోటీపడుతున్నారు. ప్రధానంగా మేయర్ పదవీ టీడీపీకి వెళ్లడంతో డిప్యూటీ మేయర్ పోస్టు మాత్రం జనసేనకు కేటాయించాలని ఆ పార్టీ గట్టిగా పట్టుబడుతోంది. జనసేనలో కూడా పలువురు కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ పదవి కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. పొత్తులు, సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఈ పదవిని కట్టబెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### డిప్యూటీ మేయర్‌గా ఉషశ్రీకి అవకాశం!



పొత్తులో భాగంగా డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయిస్తారన్న టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇదే జరిగితే ఈ పార్టీ నుంచి ఇద్దరి పేర్లను జనసేన పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. భీశెట్టి వసంతలక్ష్మి, పెద్దిశెట్టి ఉషశ్రీలు ఈ పదవిపై కొండంత ఆశలు పెట్టుకున్నారు. అయితే పెద్దిశెట్టి ఉషశ్రీకే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. భీశెట్టి వసంతలక్ష్మి జీవీఎంసీలో ఆ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నారు. ఇప్పటికే పదవి ఉండడంతో కొత్త వారికి ఆ పదవిని కేటాయించాలని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ సమాజిక సమీకరణాలపై కూడా (తరువాయి 2వ పేజీలో)

### 26న డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం

డిప్యూటీ మేయర్‌పై ఈ నెల 26వ తేదీన అవిశ్వాస తీర్మాన ఓటింగ్ జరగనుంది. వాస్తవానికి జీవీఎంసీలో ఇద్దరు డిప్యూటీ మేయర్లుగా జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్‌లు ఉన్నారు. వీరిద్దరిపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చి ఈ రెండు స్థానాలను (తరువాయి 2వ పేజీలో)

# రాజన్న విగ్రహ ధ్వంసం క్షమించరాని నేరం

**వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్**



**నరసన్నపేట, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం రూరల్ మండలం బైరి గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధమైన చర్యలను అణచివేయాలని జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ తక్షణమే చొరవ తీసుకోవాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ "వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరిచిపోలేనివి. ఆయని విగ్రహంపై దాడి చేయడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాక, సామాజిక శాంతికి భంగం కలిగించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య" అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను సహించబోమని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీల పరిష్కారానికి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి చీఫ్ సిటీ ప్లానింగ్ అధికారి ప్రభాకర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీదారుని దరఖాస్తు ముగింపు చేసే ముందు జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా తరువాయి 2వ పేజీలో)

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



8వ పేజీలో

సీఎం చంద్రబాబు నాయుడు 26న ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకార భరోసా కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో స్థల పరిశీలన చేస్తున్న జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె. వి. మహేశ్వర్ రెడ్డి, ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ఈఆర్, జాయింట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ రెవిన్యూ అధికారులు, సిబ్బంది

(శ్రీకాకుళం, మేజర్ న్యూస్)



## సోము వీర్రాజును సన్మానించిన మండల బీజేపీ నాయకులు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు,రెండవ దఫా శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన సోము వీర్రాజును మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ తో పాటు, బిజెపి నాయకులు పెదిరెడ్డి గౌరునాయు డు,తుమ్మగుంట శంకర్రావు,తది తరులు సోమవారం ఘనంగా సన్మా నించారు.ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లాకు శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు వచ్చిన నేపథ్యంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, పెదిరెడ్డి గౌరునాయుడు, తుమ్మగుంట శంకర్రావు,తదితర నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం సోము వీర్రాజు కు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ తో పాటు, బిజెపి నాయకులు పెదిరెడ్డి గౌరు నాయుడు, మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు తుమ్మగుంట శంకర్రావు, తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించా రు.ఈకార్యక్రమంలో ప్రసాద్, సింహా చలం, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలసాయి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్సీ గాదె



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** పెదమెరంగి జంక్షన్ లో ఉన్న తిరుమల సాయి పాఠశాల జవహర్ నవోదయ విజేతలను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు సోమవారం అభినందించారు. ముచ్చటగా మూడవ సారి ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భములో పెదమేరంగి జంక్షన్ తిరుమల సాయి హైస్కూల్ ఆవరణంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడుకి సన్మాన సభ నిర్వహించి అభినందించారు. ఈ సందర్భంగా 2024- 25 సంలో జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైన 8 మంది విజేతలకు స్వీట్స్ పంచి అభినందనలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి, అకడమిక్ సలహాదారులు రౌతు వెంకట రమణ, ప్రధానఉపాధ్యాయులు సతివాడ శంకర రావు మరియు ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలు చేసుకోవాలి

**రామభద్రపురం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** : విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని తహసీల్దార్ ఆకుల సులోచనారాణి కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష వారి ఆదేశాల మేరకు ఇంటర్నిషిప్ 2025 పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో కం ప్యూటర్ రంగం ఒక భాగం కావాలని, భవిష్యత్తులో సాఫ్ట్వేర్ కార్యక్రమాలకు అనుగుణంగా ఇప్పటి నుంచే విద్యార్థులు ఐటీ కోర్సులు పూర్తిచేయాలని సూచించారు. ఎంఈవో తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. పదోతరగతి విద్యార్థులు ఐటీ, ఈఎస్ శిక్షణకు 32 మంది ఎంపికైనట్టు తెలిపారు. ఈ కార్యక్రవ ఎంలో ప్రధానోపాధ్యాయులు కే. కామేశ్వరరావు, ఓకేషనల్ టీచర్స్ కిరణ్ కుమార్, ప్రమీల, ఉపాధ్యాయులు డోకల రఘురాంనాయుడు, ఎం.నాగభూషణరావు, ప్రభాకరరరరావు, కె.దాలినాయ డు, ఎస్.శ్రీనివాసరావు, మురళీధరరావులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కూటమికి కొత్త చిక్కులు

దక్కించుకోవాలని కూటమి భావించింది. అయితే నిబంధనల ప్రకారం నాలుగేళ్లలోపు అవిశ్వాసం ప్రకటించే అవకాశం లేదు. దీని ప్రకారం జియ్యాని శ్రీధర్‌పై మాత్రమే ప్రస్తుతానికి అవిశ్వాస తీర్మానం చేపట్టనున్నారు. మరో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌కు ఈ నెల జూలైతో నాలుగేళ్ల పదవీ కాలం పూర్తవుతుంది. ఆ తరువాతే అతడిపై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంటుంది. దీంతో ఈ నెల 26న కేవలం జియ్యాని శ్రీధర్‌పై మాత్రమే అవిశ్వాస తీర్మాన ఓటింగ్ చేపట్టేందుకు జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ నోటీసులు ఇచ్చారు.

### 10 మంది ఆశావహులు

డిప్యూటీ మేయర్ పదవి కోసం టీడీపీ, జనసేన పార్టీల్లో పలువురు కార్పొరేటర్లు తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు. పొత్తులో భాగంగా ఈ పదవిని జనసేనకు కేటాయిస్తారన్న టాక్ ఉంది. ఆ పార్టీ కూడా డిప్యూటీ మేయర్ తమకే కేటాయించాలని పట్టుబడుతోంది. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ నుంచి ముగ్గురు కార్పొరేటర్లు ఈ రేసులో ఉన్నారు. వీరిలో ఇద్దరు మహిళా కార్పొరేటర్లు ఉండడం గమనార్హం. జనసేన పార్టీకి ప్రస్తుతం కౌన్సిల్‌లో 14 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరిలో ప్రస్తుతం జనసేన ఫ్లోర్ లీడర్‌గా ఉన్న 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతి లక్ష్మి, 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి గత ప్రభుత్వ హయాంలో వైఎస్సార్‌సీపీలో చేరి, మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జనసేనలోకి జంప్ అయిన కందుల నాగరాజు కూడా డిప్యూటీ మేయర్ పదవిని ఆశిస్తున్నారు. అలాగే టీడీపీ నుంచి కూడా పలువురు రేసులో ఉన్నట్లు తెలుస్తోంద. ప్రధానంగా 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణిలు కూడా ఈ పదవి కోసం పోటీ పడుతున్నారు. ఇక్కడ సామాజికవర్గం, మహిళా ప్రాధాన్యతలను తెరపైకి తీసుకువస్తున్నారు.

### ఆశావహుల్లో అసంతృప్తి సెగలు

టీడీపీలోనే కాకుండా జనసేనలో కూడా పలువురు ఆశావహులు ఈ పోస్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిణామం ఇరు పార్టీల మధ్య అగ్గి రాజేసే అవకాశముంది. ఒకవేళ పొత్తు కోసం జనసేనకు కేటాయిస్తే.. టీడీపీలో అసమ్మతి సెగలు బయట పడతాయని ఆ పార్టీలో కొంత ఆందోళన నెలకొంది. ఇప్పటి వరకు డిప్యూటీ మేయర్‌పై ఒక క్లారిటీ లేకపోవడంతో ఆశావహులు తెర వెనుక తమ ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. పార్టీ పెద్దల ఆశీస్సులతో కోసం పరితపిస్తున్నారు. ఈ నెల 26 తరువాత దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశముంది. పదవి రాని వారి నుంచి అసంతృప్తిని చల్లబర్చేందుకు ఆ బాధ్యతలను ఇప్పటికే పలువురు సీనియర్ కార్పొరేటర్లకు అప్పగించారు.

## డిప్యూటీ మేయర్‌గా ఉషశ్రీకి అవకాశం!

దృష్టి పెడుతున్నారు. ప్రస్తుతం డిప్యూటీ మేయర్‌గా ఉన్న జియ్యాని శ్రీధర్ కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. ఆయనపై అవిశ్వాసం పెట్టి తప్పిస్తే.. అతడి స్థానంలో అదే వర్గానికి చెందిన మహిళతో భర్తీ చేయాలని ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీలో 24 మంది వరకు కాపు సామాజిక వర్గానికి చెందిన కార్పొరేటర్లు ఉన్నారు. ఒకవేళ వారికి ఈ పదవిని దూరం చేస్తే ఆ వర్గం నుంచి వ్యతిరేకత ఎదురయ్యే అవకాశముంది. దీన్ని పరిగణనలోకి తీసుకొని అదే వర్గానికి చెందిన ఉషశ్రీ వైపు మొగ్గు చూపించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఆమె అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణికి ఇటీవలే పథకాన్ని సైతం సొంతం చేసుకుంది. వీటన్నింటినీ దృష్ట్యా ఆమెకే డిప్యూటీ మేయర్ పదవి వరించే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.

## అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లయితే ప్రత్యేక అధికారిని నియమించి అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పింఛన్ల పంపిణీ, అర్జీదారుల భూమి సమస్యలు పరిష్కరించడంలో క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం వహించినట్లయితే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్రోల్మెంట్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ హౌస్ హెూల్డ్ సర్వే పెండింగ్ వివరాలను సంబంధిత అధికారుల నుండి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్రోల్మెంట్ కానీ వారి వివరాలను వారం రోజులలోపు నమోదు అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా విజన్ డాక్యుమెంట్ ప్రగతిని సమీక్షించారు. జిల్లాలో వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 402 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 173 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 36, జీవీఎంసీ సంబంధించి 110 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 83 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

# మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌గా సచివాలయ ఉద్యోగులు

**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

సచివాలయశాఖ ఉద్యోగులను మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌గా వినియోగించడం ప్రారంభమైంది. సచివాలయ ఉద్యోగుల పరిస్థితి గందరగోళంగా మారింది. గత వైసిపి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల విషయంలో నిమ్మక నీరు ఎత్తినట్టు ప్రవర్తించింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పరిస్థితిని కొనసాగిస్తుంది. సచివాలయ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది.



సచివాలయం ఉద్యోగుల విషయంలో హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వీటిని దృష్టిలో తీసుకోకుండా టాస్కింగ్ ఫోర్స్ కింద వినియోగించుకునేందుకు రంగం సిద్ధం చేసింది. 60 మంది గ్రామ, వార్డు సచివాలయశాఖ మహిళా పోలీసులను సిఐడీలోకి అదనపు బాధ్యతలుగా పంపారు. ప్రస్తుతం వీరికి ఎలాంటి ప్రభుత్వశాఖ లేకుండా గాల్లో ఉన్నారు. వీరి నియామక అంశం కోర్టులో ఉంది. గత ప్రభుత్వంలో డీజీపీ కార్యాలయం వీరికి పోలీసుశాఖకు సంబంధం లేదని హైకోర్టుకు అఫడవిట్ దాఖలు చేసింది.

కానీ విశాఖ జిల్లా కలెక్టర్ మళ్లీ ఇప్పుడు అదే పోలీసుశాఖలోకి మహిళా పోలీసులను అగ్రిగోల్డ్ కేసు సమాచారం సేకరించేందుకు సిఐడికి డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తూ సర్క్యులర్ ఇవ్వడం చర్చనీయాంశం అవుతోంది.




## వంతెన ప్రారంభించిన గుమ్మడి సంధ్యారాణి.



డుంబ్రిగుడ, ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:-

గిరిజనుల రవాణా సౌకర్యార్థం రూ 4 కోట్ల 40 లక్షలతో కించుమండ సంత బయలు సమీపంలోని పరిశీల రోడ్డు సంపంగి గెడ్డ వద్ద నూతనంగా నిర్మించిన వంతెనను గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వంతెన వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి పొంతనాలు ప్రారంభించారు. అనంతరం వంతెన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. పాల్గొన్న గిరిజన మత్రికి గిరిజనులు గిరిజన సంప్రదాయమైన దింసా నృత్యాలతో ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడ్, జాయింట్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిసిసి చైర్మన్ కే శ్రావణ్ కుమార్ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ ఎస్ దున్నదొర, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, స్థానిక మండల ఎంపీపీ జడ్పిటిసి బిఈశ్వరి ,సిహెచ్ జానికమ్మ, సర్పంచ్ సుబ్బారావు,ఇంజనీరింగ్ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కండ్రుమ్ లో గ్రామసభ



డుంబ్రిగుడ, ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:- మండలంలోని కండ్రుమ్ పంచాయతీలో సర్పంచ్ హరి ఆధ్వ ర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పం చా యతీలో నెలకొన్న పలు సమస్యలైన త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలువంటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామసభలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనులు జరిగిందని సర్పంచ్ హరి అన్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఆనందరావు, ఉప సర్పంచ్ ప్రతిమ, వార్డు సభ్యులు బలరం, పాంగి శోభన్, ముద్దుల కృష్ణ, రాజబాబు, సచివులేం సిబ్బంది, రైతు సాధికార సంస్థ పంచాయతీ కోఆర్డినేటర్ నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

### మేడివాడ లో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి



రావికమతం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ : మండలంలో మేడివాడ గ్రామం శివారు ప్రాంతంలో రహస్యంగా నాటు సారా తయారు చేస్తున్న శిబిరాలపై సోమవారం మాడుగుల ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. దీనిలో అమ్మకానికి సిద్ధం చేసిన 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని థైరాయిడ్ పాల్గొన్న గేడి రమణ, గేడి చిన్నాలను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించమని సిఐ ఉపేంద్ర తెలిపారు. అలాగే నాటు సారా తయారీకి ఉపయోగించే 1500 లీటర్ల బెల్లం పులుపు కూడా ధ్వంసం చేసామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ శ్రీనివాసరెడ్డి, హెచ్ సి కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ం

### జాలంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రము.



మాడుగుల మేజర్ న్యూస్ జాలంపల్లి సచివాలయం పరిధి లో జాలంపల్లి అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమ ఐసిడిఎస్ పిఓ ప్రాజెక్ట్ అధికారి సి హెచ్ శ్రీదేవి సూపర్వైజర్ ఈశ్వరమ్మ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు సుమారుగా పది మందికి పైగా శ్రీ మంతాలు ఏడు నెలల దాటిన పిల్లలకు అన్న ప్రసన్నాలు నిర్వహించారు వీధుల్లో ర్యాలీగా తిరిగారు ఈ కార్యక్రమంలో జాలంపల్లి అంగన్వాడి టీచర్ సి హెచ్ రవణమ్మ పంచాయతీలో వివిధ అంగన్వాడి సెంటర్ లు టీచర్లు జి రాజేశ్వరి వి జానకి. ఆర్ లక్ష్మి ఎల్ పొట్టమ్మ. ఆర్ వరహాలమ్మ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

### హై స్కూల్ కి పది కంప్యూటర్లు బహుకరణ



మునగపాక ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్ కు విశాఖపట్నం ఎస్ ఎన్ ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు 10 కంప్యూటర్లు, 20 టేబుల్స్, కుర్చీలు విరాళంగా అందించారు, ఎస్ ఎన్ ఎఫ్ కంపెనీ సీఎం డి కుయురేషన్ రాజేంద్రన్, హెచ్ఆర్ అనిత సాహూ, హెడ్ హెచ్ ఎస్ అప్పలనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, హై స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి సూరి చంద్ర రామారావు, తదితరులు కంపెనీ గుర్తుగా ఉండేలా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు, అలాగే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కంప్యూటర్లో శిక్షణ ఉపయో గపడు తుందన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరణం నాయుడు, ఏ జగన్నాథ రావు, వైస్ చైర్మన్ గిరిజ, తదితరులు పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్యశాఖలో బది'లీలలు'

- డిప్యూటేషన్ పేరుతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం
- ఏజెన్సీ ప్రాంతం నుంచి దొడ్డిదారిలో మైదానానికి....
- అర్హత లేకుండా జు.డా.కు జిల్లా కేంద్రంలో భాద్యతలు
- శాసన సభ స్పీకర్ ఇలాఖాలో లోపించిన వైద్య 'అధికారుల' సేవలు



**అనకాపల్లి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో తెరవెనుక బది ' లీలలు ' ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. మనం మనం బరంపురం అన్న తరహాలో అర్హత లేకున్నా జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారులుగా నెలల తరబడి ఉద్యోగాలు వెలగబెడుతున్నారు కొందరు వైద్యులు. శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇలాఖాలోని చీడిగుమ్మల పీహెచ్సీ పరిధిలో ఇద్దరు వైద్య అధికారులు విధులు నిర్వహించేవారు. కాగా ఒక వైద్యుడు అనకాపల్లి జిల్లా హాస్పిటల్ లోని ఆర్ బీ ఎస్ కె నోడల్ ఆఫీసర్ గా నెల రోజులు పైబడి విధులు నిర్వహిస్తున్నారు. వాస్తవంగా డిప్యూటేషన్ లేదా బదిలీలు రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో జరగవలసి ఉంది. కానీ ఇక్కడ సీన్ రివర్స్. డీఎం అండ్ హెచ్ఓ ఆదేశాలు ఉన్నాయని సదరు వైద్యుడి వాదన. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని వైద్యులని మైధాన ప్రాంతానికి బదిలీ చేయడానికి అధికారం ఎవరిచ్చారు.? ఏజెన్సీ ప్రాంతం అంటే తరచూ జ్వరాలు, జబ్బులు ప్రభలడానికి అవకాశం ఉన్న ప్రాంతం. మరి ఒక వైద్యుడు డిప్యూటేషన్ పై వెళ్ళిపోతే రెండో వైద్యుడు గ్రామాల్లో పరీక్షలు, వైద్య శిబిరాలను వెళితే పీహెచ్సీ పరిస్థితేంటి? ప్రజల ఆరోగ్యంపై ప్రజా ప్రతినిధుల దృష్టి లేదా? స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఇలాఖాలో దొడ్డిదారిలో వైద్యుల బదిలీ రహస్యంగా జరిగిందా? సీనియర్ డాక్టర్ కు ఇవ్వవలసిన నోడల్ అధికారి పోస్ట్ మూడు సంవత్సరాల అనుభవం కూడా లేని జూనియర్ డాక్టర్ కు ఎందుకు ఇచ్చారు? ఈ బదిలీ జరిగి నెలరోజులలైనా సదరు చీడి గుమ్మల పీహెచ్సీ కు మరొక వైద్యుడని నియమించలేరా ? ప్రజా ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నా జిల్లా వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని, వెంటనే చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యుడిని నియమించి ప్రజల ఆరోగ్యం పై ప్రజా ప్రతినిధులు శ్రద్ధ వహించాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీ నాయకులు కోరుతున్నారు.

## నిర్ణిత సమయంలో వినతులు పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టరు ఎమ్ జాహ్నవి



అనకాపల్లి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన వినతులను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టరు ఎమ్ జహ్నవి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న వినతులు గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని వినతులపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన వినతులు నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు.అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి గడువులోపల చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డి ఆర్ డి ఎ, ఐ సి డి ఎస్ మరియు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు శచి దేవి, కె అనంత లక్ష్మి, సరోజినీ, జిల్లా అటవీ శాఖ అధికారి లక్ష్మణ రావు ,జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పలు సమస్యలపై మాకవరపాలెం సర్పంచ్ శిరీష ఫిర్యాదు



నర్సీపట్నం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ : మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష పంచాయతీలోని పలు సమస్యలపై "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "లో అధికారులకు ఫిర్యాదు చేశారు. మాకవరపాలెం ఎంపీపీ మెయిన్ స్కూల్ నందు గౌతమి లలిత కళావేదిక పేరుతో స్కూలులో ఎవరి అనుమతులు లేకుండా ఆ సంస్థ జరుపుతున్న కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని, అంతేకాకుండా బోర్డులపై సంస్థ పేరు ముద్రించి మరీ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఒక ప్రైవేటు సంస్థను ప్రభుత్వ స్కూల్ నందు నిర్వహించడం పెద్ద తప్పు. ప్రతి రోజు సాయంత్రం వేళల్లో స్కూల్ ని అధికారంగా వాడుకుంటున్నారన్నారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి తక్షణ చర్యలు తీసుకొని పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు.

## నవధాన్యాలపై అవగాహన



**బాడంగి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** మండలంలోని గజరాయినివలస గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద రైతులు మరియు మహిళా రైతులతో సోమవారం ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో యూనిట్ ఇంచార్జ ఎల్ వన్ రమణ గ నవధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు,నవధాన్యాలను సాగు చేయడం ద్వారా భూసారం మెరుగవుతుంది, వానపాములు అభివృద్ధి చెందుతాయి, కలుపు మొక్కలు తగ్గుతాయి, ముఖ్యంగా ప్రధాన పంటలకు అవసరమైన పోషకాలు మట్టి నుండే అందుబాటులోకి రావడం వలన పంటల ఆరోగ్యం మెరుగవుతుందని తద్వారా తక్కువ పెట్టుబడి తో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడి వస్తుందని ఆయన చెప్పారు,ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఐ సి ఆర్ పి లు హైమ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగుల్లో ఆనందం: కిమిడి



**చీపురుపల్లి, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమైందని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వ కొలువుల భర్తీ చేయకపోవడం వలన నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉండేవారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 16,346 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలో 583 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కానున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. డీఎస్సీ ప్రకటన విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు నాగార్జున జిల్లా యువత తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చడానికి ప్రత్యేక డ్రైవ్: ఎంఈవో



**రామభద్రపురం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్టు ఎంఈవో తిరుమలప్రసాద్ తెలిపారు. ఈ నెల 21,22,23 తేదీల్లోని అన్ని పాఠశాలల్లో ఈ ప్రత్యేకడ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలందరిని ఒకటో తరగతిలో చేర్పించడం, అలాగే 5వ తరగతి పిల్లలందరిని సమీపంలోని హైస్కూల్లో ఆరవ తరగతిలో చేర్పించనున్నట్టు తెలిపారు. అందరూ ఉపాధ్యాయులు ఈ డ్రైవ్లో భాగంగా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నిపుణులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు ఉచిత యూనిఫాం, బ్యాగు, పుస్తకాలతోపాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు అవగాహన కల్పించామన్నారు.

## రైతులకు పలుపత్ర ద్రావణం పై అవగాహన కార్యక్రమం



**బాడంగి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** బాడంగి గ్రామంలో సామూహికంగా రైతుల సమక్షంలో పలుపత్ర ద్రావణం తయారీ పై అవగాహన కార్యక్రమంను సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యనారాయణ రైతులకు ద్రావణం తయారీ విధానం, దాని ప్రయోజనాలు వివరించారు. ఈ ద్రావణాన్ని ఎనిమిది రకాల ఆకులతో పాటు ఆవు మూత్రము, పేడతో మురగబెట్టి తయారు చేయాలి. ద్రావణం ఐదు రోజుల్లో సిద్ధమవుతుంది. దీన్ని కిచెన్ గార్డెన్లకు, ఇంటి పేరటలో పెంచే కాయగూరలు పంటలతో పాటు అన్ని రకాల పంటలకు పిచికారిగా వినియోగించవచ్చు. దీని వలన పంటలు ఆరోగ్యంగా పండటంతో పాటు ఉత్పత్తి పెరిగి ఖర్చులు తగ్గుతాయని రైతులకు ఆయన తెలియజేయడం జరిగింది ఉపాధి పని వద్దకు వెళ్లి నువ్వులలో నవధాన్యాలు వేయమని చెప్పి కిట్స్ పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఐ.సి.ఆర్.పి. రామలక్ష్మి, స్థానిక రైతులు పాల్గొన్నారు

## తాగు నీరు కోసం సత్వర చర్యలు: ఆర్‌డబ్ల్యూ ఏఈ శివకుమార్



**మెరకముడిదాం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** మంచినీటి విభాగం ఏ.ఈ శివకుమార్ తాగునీటి కోసం మండలంలో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. నిరంతర పర్యవేక్షణలో భాగంగా సోమవారం గర్భాం గ్రామ పంచాయతీలో ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద నీటిలో క్లోరిన్ శాతాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి వాసవికాలం దృశ్యా గొట్టిపల్లి, ఎం. గదబవలస, ఎం రావివలస, రామాయవలస గ్రామాల్లో మంచినీటికి ఆటంకం లేకుండా ఉండేందుకు పైప్ లైప్ మరమ్మత్తులు, మంచినీటి కుళాయిలు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని ఏ.ఈ శివకుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పోక్సో కేసులో నిందితుడికి 10సం.ల కఠిన కారాగారం, జరిమానా: ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషన్లో 2024 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కింతలాంబ గ్రామానికి చెందిన కిల్లక మోహనరావు అలియాస్ మోహన్ (29సం.లు)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 10సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.2,000/-లు జరిమానా విధిస్తూ ఏప్రిల్ 21న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 28న తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన 16 సంవత్సరాల బాలిక పార్వతీపురం పట్టణంలో ఏకలవ్య స్కూల్లో చదువుతున్నట్లు, ఆమె ఆవసరాల కోసం తన మామయ్యను రూ.3000/- లు కావాలని అడుగ్గా తన మామయ్య ఫోన్ ఫే ద్వారా బొబ్బిలిలో ఉంటున్న నిందితుడు మోహన్ కు పంపినట్లు, సదరు డబ్బులు తీసుకొనేందుకు ఆమె పార్వతీపురం నుండి బొబ్బిలికి వచ్చి, పట్టణంలో ఉంటున్న తన మామయ్య స్నేహుతుడు కిల్లక మోహనరావు అలియాస్ మోహన్ (29సం.ఎలు) వద్దకు వెళ్ళగా, డబ్బులు ఇస్తానని చెప్పి ఆమెను రూమ్ కు తీసుకువెళ్ళి, బాలికపై అత్యాచారంకు పాల్పడినట్లు, జరిగిన విషయాన్ని తన మామయ్యతో చెప్పగా వెంటనే 112 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయగా పార్వతీపురం పోలీసులు వచ్చి రిపోర్టు తీసుకొని జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బొబ్బిలి పోలీసు స్టేషనుకు ట్రాన్స్ఫర్ చేశారు. దీనిపై బొబ్బిలి ఇన్స్పెక్టరు కె.సతీష్ కుమార్ పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను ఆరు మాసాల్లో పూర్తి అయ్యే విధంగా బొబ్బిలి పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు కె.సతీష్ కుమార్ చర్యలు చేపట్టగా, నిందితుడు కిల్లక మోహనరావు అలియాస్ మోహన్ మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడి నట్లుగా నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 10 సం.లు కఠిన కారాగారం మరియు రూ.2,000/- ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి రూ.5లక్షల నష్ట పరిహారంను మంజూరు చేయాలని అధికారులను ఆదేశిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజానారావు వాదనలు వినిపించగా, బొబ్బిలి ఇన్స్పెక్టరు కె.సతీస్ కుమార్ పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎం.మన్మధరావు, సి.ఎం.ఎన్. హెడ్ కానిస్టేబులు సిహెచ్.రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా పోలీసు తరుపున వాదనలు వినిపించి పబ్లిక్ ప్రాసిక్యూటర్మెట్టా ఖజానారావు, ఇతర అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అభినందించారు.

## నిర్మించారు.. వదిలేశారు.. హుదూద్ ఇళ్లకు వీడని గ్రహణం

**పూసపాటిరేగ, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** మండలంలోని హుదూ సమయంలో నిర్మించిన ప్రత్యేక గృహ నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. హుదూద్ సమయంలో ప్రకృతి విలయతాండవం చేయడంతో అప్పటి తెదేపా ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో హుదూద్ ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు. పూసపాటిరేగతో పాటు చల్లవానితోట కుమిలి, వెంపడం, రెల్లివలస గ్రామాలలో కోట్లాది రూపాయల వ్యయంతో గృహ నిర్మాణాలు చేపట్టారు. కానీ చాలా వరకు గృహ నిర్మాణాలు పూర్తయినప్పటికీ గుర్తించిన లబ్ధిదారులను ఆయా గృహాలకు కేటాయించడం జరగలేదు. అప్పట్లో ఒక్క వెంపడం గ్రామంలో నిర్మించిన హుదూద్ గృహ నిర్మాణాలకు అప్పటి మంత్రి సుజయ్ కృష్ణా రంగారావు చేతుల మీదుగా గృహ నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు జరిగినప్పటికీ ఆ గృహాలను లబ్ధిదారులకు కేటాయించకపోవడం గమనార్హం. మిగిలిన చోట్ల కూడా గృహ నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఒక్క రేలువలసలో మాత్రం



అనధికారికంగా కొంతమంది నివాసం ఉండడమే తప్ప పూసపాటిరేగ, కుమిలి, చల్లవాని తోట వంటి గ్రామాల్లో చేపట్టిన హుదూద్ ఇల్లులు శిథిలావస్థకు చేరడంతో కోట్లాది రూపాయలు వృధా అవడమే కాకుండా లక్ష్యాలకు చేత పట్టినట్లు అయింది. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి నిర్మించిన గృహ నిర్మాణాలను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన నిరుపేదలు కోరుతున్నారు.

## దివంగత నేత వైయస్సార్ విగ్రహం కూల్చివేత బాధాకరం

### ఘటనకు పాల్పడిన వ్యక్తులను శిక్షించాలి

### వైసిపి పిఏసి సభ్యులు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్



ఆమదాలవలస, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్

జిల్లాలో శ్రీకాకుళం మండలం బైరి జంక్షన్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూల్చివేసిన ఘటన బాధాకరమని వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి, చట్టపరంగా శిక్షించాలని సోమవారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. 108, ఫీజు రియంబర్స్మెంట్, పలు సంక్షేమ పథకాల అమలుతో తెలుగు నేలపై చిరస్థాయిగా నిలిచిన దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూల్చడం అవివేకం అన్నారు. మహోన్నత వ్యక్తి విగ్రహాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆదరాభిమానాలతో ఏర్పాటు చేసుకున్నార న్నారు. వైయస్సార్ జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయా రోజుల్లో తమ అభిమాన నేతను స్మరించుకుం టు న్నారని వివరించారు. పార్టీలకు అతీతంగా కోట్లాదిమంది మదిలో శాశ్వత స్థానం ఏర్పరచుకున్న మహోన్నత వ్యక్తి వైయస్ విగ్రహాన్ని నేలపాలు చేయటం బాధాకరం అన్నారు. పైశాచిక ఆనందం పొందటం కోసం వైయస్సార్ విగ్రహాన్ని నేలమట్టం చేసిన వ్యక్తులు తమ తప్పును తెలుసుకోవాలన్నారు. విగ్రహాన్ని ఎక్కడైతే నేల కూల్చారో, అదే చోట విగ్రహాన్ని పున: ప్రతిష్టించి, ప్రాయశ్చిత్తం చేసుకోవాలని హితవు పలికారు. వివిధ రాజకీయ పార్టీలు కూడా ఇటువంటి అనైతిక చర్యలను ముక్తకంఠంతో ఖండించాలని సూచించారు

## పసి పిల్లలను వద్దనుకుంటే ఊయలలో వేసి రక్షించండి



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం జొన్నవలస సామాజిక ఆసుపత్రిలో ఊయల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ సోమవారం ప్రారంభించారు. పసి పిల్లలు వద్దనుకునేవారు ఈ ఊయలలో వేయాలని సూచించారు. అవాంచిత గర్భం దాల్చేవారు, ఆడపిల్లలను, అనారోగ్యవంతులని, అంగవైకల్యం కలవారని పుట్టిన పిల్లలను చెత్తకుప్పల్లో వేయకుండా ఆస్పత్రిలో ఉన్న ఊయలలో వేయాలన్నారు. పిల్లల్ని శిశు సంక్షేమ శాఖ ద్వారా శిశు గృహాలో సంరక్షించి, చట్టపరంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. పసిపిల్లలను ఊయలలో వేస్తే అటువంటి వ్యక్తుల సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పసిపిల్లలను ముళ్ళ పొదల్లో, బయట పారవేయకుండా ఊయలలో వేయాలని సూచించారు. శిశు మరణాలను తగ్గించడానికి ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం ఆసుపత్రిలో అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. రోగులకు నిరంతరం వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ అనురాధ, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అన్నెపు భాస్కరరావు, టిడిపి నాయకులు, అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష...

నరసన్నపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ : ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ నందు సోమవారం నిర్వహించిన ఆరువ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. పోలాకి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ పర్యవేక్షణలో ఈదులవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు పరీక్ష అధికారిగా వ్యవహరించారు. 344 మంది విద్యార్థుల పరీక్షకు హాజరు కావలసి ఉండగా 319 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు 29 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. పరీక్షల్లో చూపిన ప్రతిభ



## జాతీయస్థాయి విజేతకు లైన్స్ క్లబ్ ఘన సన్మానం.



నరసన్నపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ నరసన్నపేటమండలం కంబకాయ గ్రామానికి చెందిన పాగోటి సతీష్ బాడీ బిల్డింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. ఇండియన్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్లో ఈనెల 20, 21 తేదీల్లో నిర్వహించిన పోటీలలో 60 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి నేషనల్ జూనియర్ మిస్టర్ ఇండియాగా నిలిచారు. సతీష్ ప్రస్తుతం ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సతీష్ ను ఘనంగా సన్మానించి, 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని క్లబ్ సభ్యులు అందించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని జిల్లా పేరు ప్రతిష్టలను ఇనుముడింపజేయాలని నరసన్నపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సాయిరాం, ఆర్ సి రంగనాథ్, తూముల శ్రీను, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. సతీష్ ను శిక్షకులు సోమేష్, చిరంజీవి, రాములు అభినందనలు తెలిపారు.




## ఘనంగా అయ్యప్ప ఆలయ తృతీయ వార్షికోత్సవం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం వంజంగి, గట్టుముడిపేట గ్రామాల మధ్యలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకట పద్మాకర్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు, విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. పూజల్లో భాగంగా మృత్యుంజయ శివ పంచాక్షరి, అయ్యప్ప మూల మంత్ర సహిత నవగ్రహ హవనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, అయ్యప్ప ట్రస్ట్ అధ్యక్షులు బెండి గోవిందరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విగ్రహాల విధ్వంసం క్షమించరాని నేరం..

### – బీసీ సెల్ అధ్యక్షులు మెండ లాల్ బహదూర్ శాస్త్రి



శ్రీకాకుళం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ విగ్రహాన్ని రూరల్ మండలంలోని బైరిలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం ఉపేక్షించరాని నేరమని బీసీ సెల్ అధ్యక్షులు మెండ లాల్ బహుదూర్ శాస్త్రి అన్నారు. ఈమేరకు సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిపిన ఘనత వైఎస్కు దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలకు ఆయన కొత్త నిర్వచనం ఇచ్చారన్నారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేశారన్నారు. అటువంటి మహానీయుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదన్నారు. దీనిపై పోలీసులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ సెల్ అధ్యక్షులు, ఏఎంసీ మాజీ చైర్మన్ మెండ లాల్ బహుదూర్ శాస్త్రి డిమండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిమీద చర్యలు తీసుకోవాలని కోరారు.రాజకీయాల్లో గెలుపుఓటములు సర్వసాధారణమని, అయితే ఇటువంటి చర్యలకు దిగడం మాత్రం ప్రజాస్వామ్యం స్ఫూర్తికి పూర్తి విరుద్ధమన్నారు. వైకాపా హయాంలో జిల్లాలో ఇటువంటి ఘటనలు జరగలేదని లాల్ బహుదూర్ శాస్త్రి అన్నారు. ప్రశాంతత కలిగిన శ్రీకాకుళం జిల్లాలో విధ్వంస కొత్త సంస్కృతిని తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ బహిష్కరణ బహిష్కరణ చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### - ఏపీ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ డిమాండ్



రణస్థలం, ఏప్రిల్ 22,మేజర్ న్యూస్:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో, మల్లాం గ్రామంలో అగ్రకులాలు ఎస్సి మాలలను గ్రామ బహిష్కరణ చేయటం అమానవీయమని, సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎపి దళిత మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షులు టొంపల సూరప్పడు అధ్యక్షతన మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో పిఠాపురంలో జరిగిన సాంఘిక బహిష్కరణ దుశ్చర్యకు వ్యతిరేకంగా నినాదాలతో నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ దుశ్చర్య పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బాధ్యత వహించి, ఆ గ్రామ అగ్రకుల బాధ్యులపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను ప్రయోగించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, భాదిత ఎస్సి కులస్తులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటువంటి దుర్ఘటనలు మరలా పునావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ సీనియర్ నాయకులు దుక్క ఆదినారాయణ, పల్ల నీలయ్య, కుప్పిలి పైడిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు దత్తి గోవింద, మండల నాయకులు నేతల పెంటయ్య, బోనేలా పరశు రామ్, లింగాల రమణ, మామిడి జగదీష్, బంకపల్లి అప్పారావు, కోండ్రు రాంబాబు, బోనెల రామారావు, లావేరు మండల దళిత మహాసభ నాయకులు ఉప్పాడ చలపతిరావు, బోనెల రవి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగులకు మోసం చేసిన ప్రభుత్వం



**పార్వతీపురం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** ఎన్నికలు ప్రచారంలో భాగంగా కురుపాం,పాలకొండ,పాడేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో మాట్లాడుతూ జీఓ నంబర్ 3 ను పునరుద్దిస్తామని గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే కేటాయిస్తామని ఇచ్చిన వాగ్దానం ఏమైందని ఇప్పుడు అది మరిచి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడంపై గిరిజన సంఘాలు జేఏసీ నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికే ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గిరిజన కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ గిరిజన ఉపాధ్యాయులు పోస్టులన్నీ డీఎస్సీలో కలిపారని ఇప్పుడు ప్రకటించిన మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంతానికి సంబంధించిన పోస్టులు గిరిజనుల కేటాయించకుండా జనరల్ లో కేటాయించడంపై గిరిజన నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసి జీవో నెంబర్ 3 పై స్పష్టత ఇవ్వకపోతే గిరిజన నిరుద్యోగులు తరఫున ఆదివాసి ఐక్య గిరిజన సంఘాలు జేఏసీ పోరాటం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో జేఏసీ నాయకులు దుఃఖ సీతారాం ఆరిక చంద్రశేఖర్ జట్ల బంగార్రాజు, ఊర్లకు మల్లయ్య, ఊలక మధుసూదన్ రావు, లోకనాదం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో చేరండి .. బంగారు భవిష్యత్తును పొందండి



**బాడంగి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** బాడంగి మండల కేంద్రంలో గల పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది మరియు స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులతో సోమవారం ర్యాలీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని విస్తృతంగా ప్రచారం చేసారు ఈ సందర్బంగా హెచ్ఎం దత్తి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలకు అనుబందంగా నూతనంగా నిర్మించిన బాలికల వసతి గృహంలో చేరటానికి జిల్లాలో 6నుండి10 వరకు చదువుతున్న బాలికలకు,బిసి, ఎస్సీ, ఎస్టీ బాలురకు వేరుగా ఉచిత వసతి కోసం కూడా ప్రవేశాలు కల్పిస్తున్నామని, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించటంలో నిష్ణాతులు తో కూడిన ఉపాధ్యాయ సిబ్బంది, విశాలామైన క్రీడా మైదానం,క్రీడలు, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ఎంఎంఎస్ కు ప్రత్యేక శిక్షణ, ప్రతీ ఏడాది ట్రిపుల్ ఐటిలకు ఎంపిక,దాతలు సహకారంతో బాలికలకు,పేద, అనాథ,దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్, స్కాలర్షిప్స్ అందజేయటం వంటి సౌకర్యాలతో రుచికరమైన భోజనంతో పాటు పూర్తి రక్షణతో కూడిన ఉచిత వసతి కలదు కావున మా పాఠశాలలో విద్యార్థులు చేరేటట్లు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ప్రజలు,నాయకులు,సామాజిక కార్యకర్తలు, దీనిపై అవగాహన పరచి అందరినీ హాస్టల్ లో చేర్పించి సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

# మీ అందరి అభిమానం మరువలేనిది: ఎమ్మెల్సీ గాదె



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 21, (మేజర్ న్యూస్):** మీ అందరి కృషితోనే మూడోసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానని, మీ అందరి అభిమానాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. సోమవారం ఆయన గుమ్మలక్ష్మీపురం సమీపంలో ఉన్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాలతమ్మ తల్లి దైవదర్శనం కోసం వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు తాను ఇచ్చిన హామీలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ముఖ్య మంత్రులతో మాట్లాడి దశలవారీగా తీర్చేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. తాను ఎప్పుడు కూడా ఉపాధ్యాయుల వెంటే ఉండి సమస్యలను పరిష్కరించేందుకు తపన పడేవాడినని అన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు ఏవైనా కూడా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సాధ్యమైనంత మేరకు వచ్చేటట్లు కృషి చేస్తానని తెలిపారు. మీ ఆదరాభిమానాలను తానెప్పుడు మరువనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన డీఎస్సీలో 16, 400 మంది ఉపాధ్యాయులు త్వరలో రావడం, తమలో కొత్తగా భాగస్వామ్యం అవ్వడం ఎంతో అదృష్టమని అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ కాంట్రాక్టు ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులతో మాట్లాడి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త ఉపాధ్యాయులు రాకతో పాత సిబ్బంది వెళ్లిపోతామనడం బాధపడకూడదని అన్నారు. తాను ప్రభుత్వంతో మాట్లాడి మీ పోస్టులు పోకుండా భరోసా ఇస్తానని హామీ ఇచ్చారు. ఒకరికి ఉద్యోగం రావడం, మరొకరు నిరుద్యోగం అవడం బాధాకరమని అన్నారు. నిరుద్యోగులు ఎవరు కూడా ఈ విషయంలో ఆధర్య పడద్దని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని హక్కులు కోల్పోతున్నామని అనడం భావ్యం కాదని అన్నారు. ఏజెన్సీ షెడ్యూల్ ఏరియాలో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులు ఎవరు అధైర్య పడోద్దనీ అన్నారు. అలాగే సిపిఎస్ రద్దవుడం అవసరమని, సిపిఎస్ రద్దు కోసం తాను అహర్నిశలు పాటుపడతానని అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు బండి పెట్టేందుకు కూడా సరిగ్గా సిబ్బంది లేకపోవడం బాధాకరమనీ, వాటిని భర్తీ చేసేందుకు విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రులతో మాట్లాడి భర్తీ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే గిరిజన గురుకుల పాఠశాలలో గత 20 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో ఔట్సోర్సింగ్ పద్ధతిలో నెట్టుకొస్తున్న సిబ్బంది పోస్టులను డీఎస్సీలో కలిపారని, వారందరికీ తగు మేరకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రతినిధి అమరాపు సూర్యనారాయణ, మహిళా అసోసి యేట్ కర్రీ రోజా రమణి, జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ఓలేటి తవిటి నాయుడు, జిల్లా కార్యదర్శి కాగాన విజయ్, జిల్లా కౌన్సిలర్ జి. ప్రభాకర్ రావు, ఐటీడీఏ డిప్యూటీ డీఈవో జ్ఞాన ప్రకాష్, ఎంఈఓ బి. చంద్రశేఖర్, గుమ్మలక్ష్మీపురం మండల అధ్యక్ష కార్యదర్శులు సూర్యనారాయణ, ఎల్ హరి గోపాల్, కామేశ్వరరావు, గరుగుబిల్లి మండల నాయకులు మర్రపు రామారావు నాయుడు, బొత్స రవికుమార్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాలక దేవానంద్, పలు సంఘాల ఉపాధ్యాయ ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడి ఈడు చిన్నారులను బడిలో చేర్పించాలి: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 21, (మేజర్ న్యూస్):** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడి ఈడు పిల్లలను బడిలో చేర్చే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యను అందిస్తుందని అన్నారు. విద్య తోపాటు అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులో ఉంచుతుందని చెప్పారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందని చెప్పారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కూడా చిన్నారులను చేర్పించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి చదువుకుని ఎమ్మెల్యే స్థాయికి వచ్చానని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా గతంలో నాకు చదువు చెప్పిన వారేనని ఈ సందర్భంగా తెలిపారు. బడి ఈడు కలిగిన 20 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు, ఎంపిడిఒ సాల్మన్ రాజ్, తాసిల్దార్ ఎన్.శేఖర్, భద్రగిరి ఐసిడిఎస్ సిడిపిఒ, రాజ్యలక్ష్మి, ఎంఈఓ-2 భీముడు, నాయకులు మర్రాపు పురుషోత్తం నాయుడు, పొట్నూరు వెంకట నాయుడు, దమయంతి, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమం



**సీతానగరం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** పార్వతిపురం మన్యం జిల్లా విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ ఎం రమేష్ కుమార్తె మానస వివాహం విశాఖపట్నంలో ఈ నెల 16వ తేదీన జరగా మండల కేంద్రంలో ప్రైవేట్ స్థలంలో అత్యంత వైభవంగా అంగరంగ వైభవంతో రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు గ్రామస్తులతో పాటు నియోజవర్గంలో గల రాజకీయ ప్రముఖులు, నాయకులు, వ్యాపార వేత్తలు, విద్యాసంస్థల అధిపతులు, పాత్రికేయ బృందం తదితరులు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.

## హౌసింగ్ ఏఈగా మత్స వెంకటేష్



**రామభద్రపురం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ :** మండల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మత్స వెంకటేష్ సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఇన్చార్జ్ ఏఈతో ఇక్కట్లు అనే వార్త మేజర్ న్యూస్ లో ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ ఏఈగా వెంకటేష్ను నియమించారు. ఇతను బొబ్బిలి హౌసింగ్ డివిజన్ ఆఫీసులో ఏఈగా విధులు నిర్వహించి ఇక్కడ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి కొత్త ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామని, హౌసింగ్ లబ్దిదారుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# నవధాన్యాలు సాగు నేలతల్లికి బాగు

**రీజనల్ తేమెటిక్ లీడ్ ప్రకాష్**



**లక్కవరపుకోట, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** నంవధాన్యాల సాగు వలన నేలలో సారవంతం పెరిగి నేల తల్లి బాగుపడి రైతుకు దిగుబడి పెరుగుతుంది అని ఆ టిఎస్ ప్రకాష్ తెలిపారు సోమవారం మండలంలోని చందులూరు మరియు లింగంపేట యూనిట్ నవధాన్యాలు సాగు చేయడానికి అవసరమైన కిట్స్ చందులూరు ఆర్ ఎస్ కె నందు లింగంపేట యూనిట్ మార్లాపల్లి ఆర్ ఎస్ కె నందు నవధాన్యాల కిట్లును రీజినల్ టీం ప్రకాష్ సమక్షంలో సిద్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిఎల్ ప్రక్కా మాట్లాడుతూ రైతులందరూ నవధాన్యాలు సాగు చేయాలని నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమి గుల్లభారి భూమిలో పోషకాలు పెరిగి పంటకి అవసరమైనప్పుడు తేమను అందించడం, తో పాటు సూక్ష్మ స్థూల అందిస్తాయిని ఆయన తెలియజేశారు. రైతులందరూ కూడా వరి వేసే ముందు 12 కేజీలు నవధాన్యాలను ఒక ఎకరాకు వేసి వరి నాట్లు వేసే ముందు కలియ దున్నినట్లు ఆయితే రైతు 2000 నుండి 3000 రూపాయలు ఆదా చేసుకోవచ్చు అని ఎటువంటి ఎరువులు పురుగు మందులు వేయకుండా వరి పంటని పండించవచ్చని ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. రైతులకు అవసరమైన నవధాన్యాలు కిట్లు రైతు సేవా కేంద్రం ద్వారా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు కూడా ఈ నవధాన్యాలు వేసి భూమి సారం బాగు చేసుకోవడం వలన భవిష్యత్తు తరాలకు మంచి భూమి ఇవ్వడం పర్యావరనానికి కూడా మేలు జరుగుతుందని కనుక రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి ఎరువులు పురుగుమందులకు దూరంగా ఉండాలని ఆయన సూచనలు చేశారు. మన విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే ప్రకృతి వ్యవసాయం చెయ్యడంలో ఒక ఉన్నత స్థానంలో ఉందని ఈ పేరును రైతులందరూ నిలబెట్టాలని రైతులు వ్యవసాయ సాగుకు అయ్యే ఖర్చు తగ్గించుకొని ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే పంటలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన ఆశా భావాం వ్యక్తం చేశారు. తయారు చేసిన పీ డి ఎం ఎస్ కిట్స్ పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారి కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ ద్వారా ఆరోగ్యకర ఆహారం



**బాడంగి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** పోషణ పక్వాడా కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గర్భిణీలు బాలింతలు కౌమార బాలికలకు ఆరోగ్యకరమైన ఆహారము పంపిణీ చేస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ పిఓ కె రాజ్యలక్ష్మి అన్నారు సోమవారం ఆమె ఆధ్వర్యంలో రేజేరు సెక్టార్ సూపర్వైజర్ ఏ శ్రీదేవి పరిధిలోని రెజేరు గ్రామంలో ని అంగన్వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ ద్వారా పోషణ పక్వాడా పక్షోత్సవాలలో భాగంగా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు వారి తల్లులు కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ రాజ్యలక్ష్మి అంగన్వాడి సెంటర్లలో ఏ రోజు ఏ కార్యక్రమం నిర్వహించారు తెలియపరిచే పట్టికను విడుదల చేశారు పిల్లలకు చిరుతిళు అలవాటు చేయడం ద్వారా ఊబకాయం వస్తుందని అది అనారోగ్యమని కావున మహిళలు తమ కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెండు సంవత్సరాల వరకు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తల్లులకు 1000 డేస్ కేర్ గురించి అంటే తల్లి గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారము గురించి ఆమె అవగాహన కల్పించారు, చిన్నారులు ఎత్తు బరువు కొలిచి సంతృప్తిని వ్యక్తం చేశారు గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలను చేశారు ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు సెక్టార్ సూపర్వైజర్ ఏ శ్రీదేవి ఏఎన్ఎం మహిళా పోలీస్ తల్లులు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

### మంచి పౌష్టికాహారంతోనే

# ఆరోగ్యం: ఎమ్మెల్యే కోళ్ల



**కొత్తవలస ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** మండలంలోని వియ్యంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల కొత్తవలస ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్. ఉమాదేవి, అడిషనల్ పి ఓ. లక్ష్మిభాయి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులకు కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మంచి పౌష్టికాహారం తోనే పిల్లలు కి, గర్భిణీ లకి మంచి ఆరోగ్యం అని తెలిపారు1000 రోజులు పిల్లలు సంరక్షణ ప్రాముఖ్యత వివరించారు గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు కి అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందిస్తున్న సేవలు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ సీతల్ వర్మ మాట్లాడుతూ పిల్లలు కి వయస్సు కి తగ్గ బరువు, ఎత్తు ఉండాలని, ప్రతీ నెలా బరువులు, ఎత్తులు చూసి గ్రోత్ చార్ట్ లో నమోదు చేస్తామని,పిల్లలు లో ఉబకాయం తగ్గించడానికి ఆరోగ్య కరమైన జీవన శై లి, అలవాట్లు చేస్తే శరీరక, మానసిక పెరుగుదల ఉంటుందని తెలిపారు. అనంతరం పౌష్టికాహర స్టాల్ ఏర్పాటు చేసి కొంత మంది గర్భిణీ లకు సీమంతం చేసి దీవించారుఈ కార్యక్రమం లో నాయకులు కోళ్ల శ్రీను బొబ్బిలి అప్పారావు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము బంగారు రమేష్ . బోని తిరుపతిరావు సూపెర్వైసార్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీలు,బాలింతల పోషకాహారం తీసుకోవాలి



**గరుగుబిల్లి,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:** గర్భిణీలు, బాలింతలు,పోషక పదా ర్థాలు ఉండే ఆహారమును తీసుకోవా లని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ అధికారులు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు, అంగన్వాడీ వర్కర్లు ,సోమ వారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లాడారు. గర్భిణీలు,బాలింతల్లో రక్తహీనతను నివారించేందుకు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమును అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రక్తహీనత నివారణ ధ్యేయంగా ప్రభుత్వం పౌష్టికాహార మును అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి మాట్లాడుతూ జాతీయ పౌష్టికాహార పక్షోత్సవాల సందర్భంగా ఆయా గ్రామాలలో కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహించడం జరిగింద న్నారు. అదేవిధంగా గర్భిణీలు బాలింతలు ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో పోషక విలువలతో కూడిన ఆకు కూరలు,కూరగాయలు వంటి పదార్థాలు ఉండాలని పేర్కొ న్నారు. గ్రామాలలో అందుబాటులో ఉండే సహజసిద్ధమైన ఆకుకూరలు ఆహారంగా తీసుకోవడం ద్వారా చాలావరకు రక్తహీనతను నివారించ వచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. గరుగుబిల్లి, రావివలస ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, అరుణకుమారిలు మాట్లా డుతూ పోషకాహార పక్షోత్స వాల కార్యక్రమంలో పౌష్టికాహారంపై గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలి పారు. అంగన్వాడీ వర్కర్లు ఎం సావిత్రి, పల్ల కృష్ణవేణి ,మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి,తది తరులు పాల్గొన్నారు.

# గిరిజనుడు భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** మక్కువ మండలం సీబిల్లి పెద్దవలస పంచాయితీ సీబిల్లి గ్రామ జాతపు గిరిజనుడైన దీసరి అప్పలస్వామి (తండ్రి లేటు శ్రీరాములు యొక్క భూమిని సాక్షి సంతకాల పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న సిబిల్లి పెద్దవలస సర్పంచ్ పూడి రమణమ్మ భర్త పూడి తిరుపతిరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిని తిరిగి ఆ రైతుకు అప్పగించాలని పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్య తన దృష్టిలో ఉందని వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తామని వెంటనే మక్కువ మండల ఎమ్మార్వకి ఫోన్ చేసి పూడి తిరుపతిరావు పై చర్యలు తీసుకోవాలని భూమిని మరల దిసరి అప్పలస్వామి పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు పి. శ్రీ నాయుడు, మోనంగి భాస్కరరావు నాయకులు విశ్వేశ్వరరావు, ప్రసాదు రైతుకు మద్దతుగా సిబిల్లి, సిబిల్లి పెద్దవలస, తెలగడ వలస, మార్కొండ పుట్టి మొదలగు గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నరు.

## నాటు సారా నిర్మూలనపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** నాటు సారా నిర్మూలనపై పోలీసు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పాలకొండ డిఎస్పి ఎం.రాంబాబు తెలిపారు. సోమవారం ఆయన ఎల్విన్ పేట సర్కిల్ పరిధిలో ఉన్న నీలకంఠాపురం, ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీలో భాగంగా వచ్చి సిబ్బందితో మాట్లాడారు. నాటు సారాపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, యువత రాస్ డ్రైవింగ్ వంటివి చేస్తే మొదటి తప్పుగా తల్లిదండ్రులని పిలిపించి వారికి తెలియజేసి వారి ఎదురుగా మందలించాలని, మరోసారి అలా జరిగితే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే లైసెన్సులు, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని, సరైన పత్రాలు లేని వాహనాలు మరియు లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని ఆయన తెలియజేశారు. ప్రత్యేకంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ఈయన వెంట ఎలివెన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి, సబ్ ఇన్స్పెక్టర్లు శివప్రసాద్ ఉన్నారు.

## వైభవంగా ఎల్ కోట శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ పూజలు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** మండలము లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లోని సంగం వీధిలో గల గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ తల్లి నూతన ఆలయ 3 వ వార్షి కొత్సవాన్నీ ఆలయ కమిటీ ఆధ్వర్యములో వైభవంగా నిర్వహిస్తున్నారు సోమ మంగళ వారాలలో ప్రత్యేక పూజలలో భాగంగా సోమవారం వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో ఉదయం విగ్నేశ్వర పూజ పుణ్య హవచనం కలస స్థాపన అమ్మవారికి ప్రత్యేక అర్చన నిర్వహించారు అలాగే సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపు మేళ తాళాలతో బగవత్ సంకీర్తనలతో నిర్వహించారు ఈ కార్యక్రమములో అమ్మవారి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు మంగళ వారం అమ్మవారికి కుంకుమార్చన దుర్గా హెూమం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ప్రసాద పంపిణీ చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## 23న ఛలో లుంబూరు బహిరంగ సభ



**సీతంపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** ఈనెల 23న లుంబూరులో జరగబోయే జనసేన పార్టీ బహిరంగ సభ కు ప్రచారంలో భాగంగా ఛలో లుంబూరు కార్యక్రమానికి ఉమ్మడి కార్యకర్తలు అంతా తరలి రావాలని జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథ్ పిలుపు నిచ్చారు. సోమవారం సీతంపేట లో ఇందుకు సంబందించిన పోస్టర్ విడుదల చేశారుఈ కార్యక్రమంలో ఏపీ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ & జిల్లా ఉపాధ్యక్షులు జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులు గర్భాన సత్తిబాబు మరియు జనసేన పార్టీ సీతంపేట మండల పరిధిలోని 53 పంచాయతీ ఇంచార్జ్ లు మరియు సీనియర్ నాయకులు, ఉపాధ్యక్షులు సవర ప్రసాదరావు, శ్రీకాంత్. సురేష్, తిరుమల, రవి కుమార్, శ్రీను,కోటి,సింహాచలం, ఆనందరావు,నరేష్,వినోద్, కుమార్, రమేష్,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని,ఉపాధి హామీ పథకం 200 రోజులుగా పెంచాలని ,పోడు భూములకు పట్టాలు యివ్వాలని,యస్సీ,యస్సీ,బిసీలకు యిచ్చిన యసైన్డు భూములు దురాక్రమణ దారులు నుండి తీసుకొని పేదలకు పెంచాలని తదితర డిమాండ్లతో ఈరోజు సిపిఐ(యంయల్)న్యూడెమోక్రసీ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా చేశారు .ధర్నాకు ముందు ఆర్టీసీ కాంప్లెక్సు నుండి ప్రదర్శనగా వెళ్ళి ,ధర్నా చేపట్టి కలెక్టరుకి వినతి పత్రం యివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లాకార్యదర్శికా.పోలఈశ్వరరావు,పిఓడబ్లూరాష్ట్రఉపాధ్యక్షురాలుపి.రమణి, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుకా. పిల్లాలక్షమణరావు,అరుణోదయజిల్లాకార్యదర్శికా.శెంభుడిజయలక్ష్మి,యస్.శ్రీను,అబ్బూరి క్రిష్ణ జి. చిన్న తదితర నాయకులుగా పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు ప్రత్యేక డ్రైవ్



**గరుగుబిల్లి, ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠ శాలల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈమేరకు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లి నరసింగరావు, ఉపాధ్యాయులు వంగపండు ధనుంజయనాయుడు, సి ఆర్ పి బోను రామకృష్ణులు గ్రామంలోని ఆయా వీధులలో పర్యటించి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు.అదే విధంగా అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు నరసింగరావు తెలియజేశారు.

## మీ సమస్యలు అధికారులు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ :** సమస్యలు ఏవైనా అధికారులు దృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కార్యకర్తలుకు హామీ ఇచ్చారు. సోమవారం సీతంపేట క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలు నుండి వినతులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నాడు ఇచ్చి న సమయం లో నెరవేరుస్తందన్నారు. ఉచిత గ్యాస్ సిలండర్స్ పథకంఇప్పటికే అమలు చేశారన్నారు. ముఖ్యంగా గతప్రభుత్యం నిరుద్యోగులు తో చెలగాటం ఆడిందని, చెంద్రబాబు పుట్టినరోజు కానుకగా డి ఎస్ సి ప్రకటించి నిరుద్యోగులకు భరోసా కల్పించారన్నారు. రోడ్లు పై గత ప్రభుత్వం కన్నెత్తి చూడలేదని, ప్రస్తుతం ఈ ప్రభుత్వం రోడ్లు నిర్మాణాలు చేపట్టి ప్రజల ప్రశంసలు అందుకుంటుందని ఎమ్మెల్యే జయకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ టి క్రిష్ణ, ఈఓఆర్ డి కె సత్యం, టీడీపీ మండల అధ్యక్షులు ఎస్ తోట మొఖలింగం, ఐటీడీఏ టీడీపీ ఆర్డినేటర్ హెచ్ పవన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్యా రాణి, మాజీ ఎం పిపి మాలయ్య, చెంద్రశేఖర్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గాదె కు కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి చిరు సత్కారం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్)**

కురుపాం మండలం, నేరేడు వలసలో వెలసిన శ్రీ మాలతమ్మ తల్లిని దర్శించుకోవడానికి వచ్చిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివా సలునాయుడుని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సోమ వారం కృషి విజ్ఞాన కేంద్రం, రస్తాకుంటుబాయిలో కలిసి చిరు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల సమస్య లను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.




## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వినతులను, తమ స్వంత సమస్యగా భావించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు హితవు పలికారు. సమస్యల పరిష్కారంలో వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, 48 గం.ల్లోగా పరిష్కరించాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 147 మంది అర్జీదారుల నుంచి వినతులను కలెక్టరు స్వీకరించి, సమస్యలను సావధానంగా విని, పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి భాగస్వామ్యమై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిత అధికారి డా. టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, బి.శ్యామల,డా.ఎస్.మన్మధరావు, డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు బి.చంద్రశేఖర్, ఓ.ప్రభాకరరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీర్ కె.చలపతిరావు, జిల్లా బీసీ సంక్షేమ సాధికారిత అధికారి ఇ.అప్పన్న, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజుల వీణ తదితరులు పాల్గొన్నారు.

## తహాసీల్దారు వారి కార్యాలయము

### మహారాణిపేట మండలం

ర.క.నెం. 151/2025/సి.స., తేది: 17-04-2025

**పత్రికా ప్రకటన**

విశాఖపట్నం నగర కాపురస్తులు, శ్రీ జి.రఘురాం, తండ్రి: సంపత్‌కుమార్, ఇంటి నెం.9-9-43/2, మంగాపురం కాలనీ, శివాజీపాలెం, విశాఖపట్నం వారు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు.

| గ్రామము/ వార్డ్ పేరు | టౌన్ సర్వే నెం. | విస్తీర్ణం (గజములలో) |
|---|---|---|
| వాల్టేర్ వార్డు | T.S.No.47/1A1B, 47/1A1C పార్ట్ | 341 Sq.yards |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహాసీల్దారు, మహారాణిపేట మండలం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసిందిగా కోరడమైనది.

**తహాసీల్దారు**
మహారాణిపేట మండలం

## అక్రమ లాకౌట్ ఎత్తివేసి కార్మికులకు న్యాయం చేయండి



**లక్కవరపుకోట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ :** కొత్తవలస మండలంలోని అప్పన్నపాలెం వద్ద గల జిందాల్ పరిశ్రమ యాజమాన్యం ఇటీవల ప్రకటించిన అక్రమ లాక్ అవుట్ ను తక్షణమే ఎత్తివేసి 350 మంది కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ జిందాల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు సోమవారం ఎల్ కోట టీడీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.వీరిలో 57 మంది పర్మినెంట్ కాగా 264 మంది కాంట్రాక్టు పద్ధతిలో సుదీర్ఘకాలంగా పరిశ్రమలో పనిచేస్తున్నారని, కనీసం ఏ విధమైన ముందస్తు నోటీసులు జారీ చేయకుండా, కనీసం ప్రభుత్వానికి సైతం తెలియజేయకుండా అర్ధాంతరంగా పరిశ్రమ మూసివేయడం సరికాదని కార్మికులు పేర్కొన్నారు... ఇటీవల విజయనగరం జిల్లా డీసీఎల్ కార్యాలయంలో యాజమాన్యం కార్మిక సంఘాలతో జరిపిన చర్చల్లో ఏసీఎల్ వారు లాకౌట్ చట్టవిరుద్ధమని పరిశ్రమను తక్షణమే తెరిచి కార్మికులకు పనులు కల్పించాలని, లేకుంటే పరిశ్రమ మూసి ఉన్నప్పటికీ పూర్తి వేతనాలు చెల్లించాలని లేక పూర్వకంగా తెలియజేశారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ విషయాన్ని గుర్తించి పరిశ్రమ తెరిపించాలని లాకౌట్ కాలానికి వేతనాలు ఇప్పించి ఆదుకోవాలని ఎమ్మెల్యేని వారు కోరా రు సమస్య పై కంపెనీ యాజమాన్యం తోను కార్మిక శాఖ అధికారులతో మట్లాడు తాను అని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిల్లా అప్పలరాజు, సలాది భీమయ్య, నమ్మి చినబాబు, ఈశ్వరరావు లగుడు వామాలు తదితరులు పాల్గొన్నారు

## పట్టుబడిన 25 మద్యం సీసాలు



**బొబ్బిలి, ఏప్రిల్ 21: మేజర్ న్యూస్:** బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని 25 మద్యం సీసాలతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఎక్సైజ్ సిఐ పి. చిన్నం నాయుడు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం సీసాలు అమ్మినా, బెల్ట్ షాపులు తరలించినా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఎల్ కోట ట్రిపుల్ ఎస్ ఆర్ జూనియర్ కాలేజీలో ఐఐ ట్ కోచింగ్ గ్రాండ్ టెస్ట్

**లక్కవరపుకోట, ఏప్రిల్ 21: మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల కేద్రం హాస్టల్ జంక్షన్ వద్ద గల ట్రిపుల్ ఎస్ ఆర్ జూనియర్ కాలేజీ ప్రాగణం లో 6 7 తరగతి చదివే విద్యార్థులకు ఐ ఐ ఐ టి బ్రిడ్జి కోర్స్ నిర్వహిస్తున్నామని శ్రీ తిరుమల ఐ ఐ ఐ టి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు ఈ కోచింగ్ లో జాయిన్ అవ్వాలనుకునే వారు ఏప్రిల్ 26 27 తేదీలలో ఉదయం 9 గంటలకు నిర్వహించే గ్రాండ్ టెస్ట్ కి రెండు రోజులు హాజరు కావొచ్చని తెలిపారు కోచింగ్ మే 1 నుంచి ప్రారంబిస్తామన్నారు 40 రోజులు తక్కువ ఫీజు తో అందిస్తామన్నారు గ్రామీణ విద్యార్థులకు ఐ ఐ ఐ టి ఫౌండేషన్ ఉండాలనే తపనతో ఈ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు మరిన్ని వివరాలకు 9392502424 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు

# జేఈఈ మెయిన్స్ విద్యార్థులను సన్మానించిన కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



**సీతానగరం/పార్వతీపురం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ :** జేఈఈ మెయిన్స్ లో మంచి ర్యాంకులు సాధించిన గిరిజన గురుకులాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సన్మానించారు. పార్వతీపురం మన్యం జిల్లా జోగింపేట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ కనబరచడం పట్ల కలెక్టర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో 137, 900, 2,864వ ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎస్.నందవర్ధన్ నిహాల్, ఎస్.అఖిల్, పి.జగదీశ్వరరావులకు కలెక్టర్ దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కృషి,పట్టుదల ఉంటే సాధించలేనిది ఉండదని ఉద్బోదించారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షలలో కూడా మంచి ప్రతిభను కనబరచి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, గురుకులాల నాణ్యమైన బోధన విధానం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన వీరు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చగలిగారని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా తోడుగా ఉంటుందని తెలిపారు. జోగింపేట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.ధర్మారావు మాట్లాడుతూ ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీ వాస్తవ విద్యార్థుల కొరకు రూ.40 వేలు ఖరీదు చేసే పుస్తకాలను ఉచితంగా అందించారని అన్నారు. దానివలన విద్యార్థులకు ఎంతో మేలు జరిగిందని, ఈ పాఠశాల నుంచి 12 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడమే కాకుండా అడ్వాన్స్ పరీక్షలకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ విద్యార్థులందరూ అడ్వాన్స్ పరీక్షలలో కూడా తప్పక విజయం సాధిస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్డులు ఎస్.నంద వర్ధన్ నిహాల్ 98, ఎస్.అఖిల్ 93, పి.జగదీశ్వరరావు 84, కె.అభినందనరావు 84, ఎ.లోకేష్ 75 శాతం మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కలెక్టర్ కు వివరించారు.

## పశు పోషణకు కూటమి ప్రభుత్వం చర్యలు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగంతో పాటు పశు అభివృద్ధి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని దడిపల్లి పంచాయతీలో పెద్ద చెరువు వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన నీటి తొట్టెలను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వంలో వ్యవసాయంతో పాటు పశుగణాభివృద్ధి కూడా చర్యలు తీసుకుంటున ట్లు తెలిపారు. రైతులు వ్యవసాయం చేస్తూనే పశు పోషణ వలన కూడా ఆదాయం సంపాదించవచ్చునన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వాసవి ఎద్దడిలో పశువులకు నీటి కొరత లేకుండా తాగునీటి చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, ఆర్ ఐ మాధురి, పశు వైద్య సిబ్బంది,జనసేన నాయకులు పతివాడ శ్రీనివాసరావు, జమరాజు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో పాల్గొన్న గురుకుల విద్యార్థులు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సైన్స్ అధికారి జి లక్ష్మణరావు ఆధ్వర్యం లో సోమవారం మరియు మంగళ వారం నిర్వహిస్తున్న అటల్ టింక రింగ్ ల్యాబ్ (హబ్ స్కూల్) రెండవ దశ బూట్ క్యాంప్ కార్యక్రమంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.రెండవ దశ బూట్ క్యాంప్ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణి అధ్యక్షతన నిర్వ హిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఏడు మండలాలకు చెందిన దాదాపు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపల్ ఎస్ సంధ్యారాణి తెలి పారు. రెండు రోజులు పాటు జరగ నున్న ఈకార్యక్రమంలో విద్యార్థులకు ప్రాథమిక పరిజ్ఞానంతో పాటు కోడింగ్ విధానం ప్రాజెక్టుల తయారీపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో అటల్ టింకరింగ్ ఇన్చార్జులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోటమ్మ తల్లి ఆలయ 9వ వార్షికోత్సవం



**లక్కవరపుకోట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ :** ఎల్ కోట మండల కేంద్రం పెద్ద హరిజన వీధిలో వెలసిన శ్రీ కోటమ్మ తల్లి ఆలయ 9 వ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన తీర్థం లో ప్రజలు ఉత్సాంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సోమవారం బాలనాగమ్మ బుర్రకథ ఏర్పాటు చేయగా 22 వ తేదీ కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్నీ ఏర్పాటు చేసినట్లు కమిటి సభ్యులు తెలిపారు

## ప్రజల కు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అంబేద్కర్



**బొబ్బిలి ఏప్రిల్ 21: మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ ఆన్లైన్ లో బొబ్బిలి ఆర్డిఓ కార్యాలయం లో సోమవారం జరిగింది. ఈ వీడియోలో కాన్ఫరెన్స్ లో బొబ్బిలి ఆర్డిఓ మోహనరావు, తహసీల్దార్ ఎం. శ్రీను, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఎంపిడిఓ పి. రవికుమార్, ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు, హౌసింగ్ ఏఈ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విసి లో మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల ను ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వేసవిలో ప్రజలకు త్రాగునీరు కి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

### వుడా మాస్టర్ ప్లాన్ రోడ్లు, కాలువలు మూసివేసిన వారిపై చర్యలు తీసుకోని కాలనీ

# ప్రజలకు ఆరోగ్య రక్షణ కల్పించండి

**మానం ఆంజనేయులు కాలనీ వాసులు సోమవారం వీఎంఆర్డిఏ చైర్మన్ కి వినతిపత్రం సమర్పణ !!**

**శానుకూలంగా స్పందించిన చైర్మన్ !!!**



సిరిపురం విశాఖ సోమవారం ఏప్రిల్ 21

మధురవాడ 7 వవార్డు మానం ఆంజనేయులు నగర్, సర్వే నెంబర్ 125/2 126/2 ఈడబ్ల్యూఎస్ లేఅవుట్ నెంబర్ 87/97 ప్లాన్ ప్రకారము రోడ్లు డ్రైనేజీలు రూపకల్పన చేసి 325 కుటుంబాలకు 1998 సంవత్సరంలో పట్టాలు మంజూరు చేసి ఇచ్చారు. తదుపరి వారు శాశ్వత గృహాలు ఏర్పరచుకొని ప్రభుత్వం కల్పించిన మౌళిక వసతులు కరెంటు, రోడ్లు, డ్రైనేజీలు, ఇంటి పన్నులు మరియు కొళాయి కనెక్షన్లు కల్పించి 2018 సంవత్సరంలో ప్రభుత్వం వారు ఇచ్చిన జీవో 296, 388 ప్రకారం పట్టాలు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ సౌభాగ్యం కల్పించారు. గడిచిన ఆరు నెలల నుంచి ఒక వ్యక్తి సర్వే నెం 126/4 లో ఉన్న భూమి తనదని అంగబలం, అర్ధబలంతో దౌర్జన్యంగా ప్రభుత్వం వారు నిర్మించిన రోడ్లు డ్రైనేజీలును బలవంతంగా తొలగించి రోడ్లుకు అడ్డంగా ప్రహరీ గోడను నిర్మించడం వలన వుడా ప్లాన్ ప్రకారం ఎగువ నుంచి వచ్చే మురికి నీరు దిగువకు వెళ్లనీయకుండా అడ్డుకోవడం వలన కాలనీ మధ్యలో పిల్లలఆడుకొనే పార్కు వద్ద మురికి నీరు నిల్వ ఉండటం వలన పందులు, కుక్కలు, ఆవులకు నివాస స్థావరంగా ఏర్పడి వాటి వల్ల సంభవించే దుర్వాసన వలన దోమలు ఎక్కువై కాలనీ ప్రజలు అనారోగ్యపాలగుచున్నారు. ఈ విషయంపై మార్చి 17వ తేదీన జిల్లా కలెక్టర్ మరియు జివిఎంసి కమిషనర్ వారికి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగింది మరియు మార్చి 24వ తేదీన వీఎమ్ఆర్డిఏ కమిషనర్ గారికి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై సంబంధిత అధికారులు వచ్చి చూసి వెళ్లిన తర్వాత ఎటువంటి చర్యలు చేపట్టలేదని కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా మరల ఈరోజు గ్రీవెన్స్ లో చైర్మన్ మానం ప్రణవ్ గోపాల్ గారికి సమస్యను వివరించి శాశ్వత పరిష్కారం చూపమని కోరడం జరిగింది. చైర్మన్ గారు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో సంబందిత అధికారులతో పర్యటన చేసి శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది. చైర్మన్ గారి స్పందనపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్ గారిని కలిసిన వారిలో కాలనీ అధ్యక్షుడు బొడ్డేపల్లి సురేష్, జెడి నాయుడు, సిహెచ్ వై నాయుడు, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 25శాతం సీట్ల సర్దుబాటుపై సుదీర్ఘ చర్చ



అరకులోయ,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:

ప్రభుత్వం గిరిజన ప్రాంతంలోని ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలకు కేటాయించిన 25 శాతం సీట్లపై మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల నిర్వహకులతో సోమవారం చర్చించారు.స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల ప్రిన్సిపల్స్ తో ప్రత్యేకంగా సమావేశమై రాయితీ సీట్ల సర్దుబాటు అంశంపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు.రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు,అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల నిర్వాహకులతో సమావేశమైనట్టు మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాథరావు తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం కేటాయించిన సీట్లను సర్దుబాటు చేయనున్నామన్నారు. విద్యాభ్యాసం కోసం పాఠశాలల్లో చేరే బాలబాలికల వివరాలను పక్కాగా నమోదు చేయండి చేయాలని ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల యాజమాన్యానికి సూచించినట్లు ఆయన చెప్పారు.విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించామన్నారు.రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం స్థానిక ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల నిర్వాహకులు నడుచుకోవాలని,గిరిజన ప్రాంతంలోని బాలబాలికలకు విద్యాబుద్ధులు నేర్పించడంలో అలసత్వం ప్రదర్శిస్తే విద్య హక్కు చట్టం ప్రకారం తగు చర్యలకు బాధ్యులు కాక తప్పదని హెచ్చరించినట్టు వంతల.త్రినాథరావు తెలిపారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ నెంబర్ 2 అధికారిణి పి.భారతిరత్నం, సాయి కాన్వెంట్, శారదానికేతన్,అల్లూరి సీతారామరాజు రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్,సెయింట్ జోసెఫ్,భారతి విజ్ఞాన కేంద్రం పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు

### ప్రైవేటు పాఠశాలల్లో

## పేద విద్యార్థులకు 25 % సీట్లు..



నరసన్నపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ నరసన్నపేట మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులతో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడడ దాలినాయుడు మండల విద్యాశాఖ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం లోని 12(1) సి, ప్రాప్తికు అన్ని ప్రైవేటు పాఠశాలలు సోమవారం నుండి 26వ తేదీలోగా సి ఎస్ సి పోర్టల్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. అన్ని ప్రైవేటు పాఠశాలలలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలని సూచించారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఏప్రిల్ 28వ తేదీ,2025 నుండి మే 15 2025 తేదీ లోపు ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో విద్యాహక్కు చట్టం ప్రాప్తికి 25 శాతం సీట్లు పొందుటకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారులు సూచించారు. ప్రైవేటు పాఠశాలలన్ని పేద విద్యార్థులను చేర్పించే ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు

## హికింగ్ ప్రోగ్రాం లో స్కౌట్స్ గైడ్స్ ర్యాలీ...



నరసన్నపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ : నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కౌట్స్ గైడ్స్ విభాగము ఆధ్వర్యంలో హికింగ్ ప్రోగ్రాం లో భాగంగా 64 మంది క్యాడెట్స్ సోమవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నరసన్న పేట టౌన్, పరిసర 10 గ్రామాల పరిధిలో ర్యాలీ నిర్వహించారు. స్కౌట్ ఆఫీసర్ కె గణపతి రావు , గైడ్ ఆఫీసర్ సిహెచ్ .తులసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్కౌట్ గైడ్స్ ర్యాలీని ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు జెండా ఊపి ప్రారంభించారు.

## ఆరోగ్యం- మన ఆవశ్యకత



భీమునిపట్నం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: "యువ భారత్ మరియు వివేకానంద రీడింగ్ రూమ్" వారి ఆధ్వర్యంలో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భీమిలి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థిని లకు నిర్వహించిన "ఆరోగ్యం - మన ఆవశ్యకత" అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు యువ భారత్ భీమిలి శాఖ ప్రతినిధుల ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది. ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి వై. హర్షిణీ, ద్వితీయ బహుమతి బి. భాగ్యశ్రీ , తృతీయ బహుమతి డి. యశశ్విని తెలుగు మీడియం లో ప్రథమ బహుమతి పి. వర్షిణి, ద్వితీయ బహుమతి పైల మానస, తృతీయ బహుమతి యన్. సరోజా గెలుపొందారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయప్రకాష్ నిర్వాహకులు జరజాపు సురేష్ కుమార్, చెట్ల గురుమూర్తి రెడ్డి, సంకురుభుక్త జోగారావు పాల్గొన్నారు.

## సమగ్ర దర్యాప్తు చేపడతాం



గార, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీకూర్మం దేవస్థానంలో నక్షత్ర తాబేళ్ల మృతి, దహనం చేసిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడతామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని శ్రీకూర్మం నక్షత్ర తాబేళ్లను ఆలయ ఈవో కార్యాలయం వెనుక దహనం చేసిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే ఆలయంలో ఎన్ని తాబేళ్లు ఉన్న దానిపైన ఆరా తీశారు. తాబేళ్ల సంరక్షణ చేపడుతున్న గ్రీన్ మెర్సీ సంస్థ లెక్కల ప్రకారం 212 తాబేళ్లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఆలయ ఆవరణలో అన్నే తాబేళ్లు ఉన్నాయని ఎమ్మెల్యే వివరించారు. దహనం చేసిన తాబేళ్లను అవశేషాలను సేకరించి పశుసంవర్ధక శాఖ అధికారులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారన్నారు. ఉన్నవాటికి ఏమైనా వ్యాధులు ఉన్నాయో అనే దానిపై కూడా అధికారులు పరీక్షలు జరుపుతున్నారని వివరించారు. తాబేళ్లను ఎవరు దహనం చేశారో తమకు తెలియని ఆలయ అధికారులు, సిబ్బంది చెబుతున్నారని, తాబేళ్లను దహనం చేసిన ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి దోషులకు గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రం పాటించడంతో పాటు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## "మీ కోసం" కి 154 వినతులు



శ్రీకాకుళం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: ప్రజలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరం వేదికైంది. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో "మీ కోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా తదితర అధికారులు పాల్గొన్నారు.ప్రజల నుంచి మొత్తం 154 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, వాటిలో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన అంశాలను సంబంధిత శాఖలకు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతులపై స్పందన తెలపడం పట్ల హాజరైన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఆయా శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు

# అలుపెరగని ప్రజా సేవకుడు: ఎంపీ కలిశెట్టి

**- ప్రజా సేవే పరమావదిగా భావించిన వ్యక్తి- కుల మతాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో మంచి పేరు సంపాదించిన నాయకుడు**

**- చిన్నతనం నుంచి సేవా దృక్పథం కలిగిన మనసు కలిగిన వారు - 20 గంటల నిర్విరామ కార్యక్రమాలు..**

**వందల కిలోమీటర్లు ప్రయాణం.. కలిశెట్టికే సాధ్యం**



రణస్థలం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: ప్రజా సేవే పరమావధిగా భావించి, ప్రజల హృదయాల్లో మంచితనం సంపాదించినటువంటి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుని ప్రజలు మొదటిసారి పార్లమెంటుకి ఎంపీగా చేసి పార్లమెంటుకు పంపించారు. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన నాటునుండి నేటి వరకు అలుపెరగని సేవకుడగా ప్రజా సేవకే అంకితం అయిపోయారు. చిన్న పెద్ద కుల మత తారతమ్యం లేకుండా అందరిని సమాన దుష్టతో చూసే మనస్సు గల వ్యక్తి ఎంపీ కలిశెట్టి. 20.04.2025 అర్ధ రాత్రి 12:00%గావీ% (తెల్లవారితే ఆదివారం)విశాఖపట్టణం విమానాశ్రాయం నుండి మొదలైన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గారి ప్రయాణం 70కిలోమీటర్లు రణస్థలం స్వగృహంకు చేరి 4గంటల విశ్రాంతి అనంతరం కార్యక్రమాల ప్రయాణం మొదలయింది..ఉదయం 4:30ని"కు ఇంటి నుండి జె. ఆర్. పురం కాలనీ 2 కి. మీ ప్రయాణం చేసి క్రిస్టియన్ సోదరుల ఈస్టర్ వేడుకలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేపించారు..అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేపించారు. ఉదయం 06:00 గంటలకు అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంకు 28కిలోమీటర్లు ప్రయాణం చేసి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన సూర్య నమస్కారాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.28కిలోమీటర్లు తిరుగు ప్రయాణం చేసి ఉదయం 08:30 గంటలకు ఇంటికి చేరుకుని మూడవ సంతానం మగ బిడ్డ లబ్ధిదారులకు ఆవు దూడను పంపిణీ చేసి కార్యక్రమంను ప్రారంభించారు.. సాయి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గున్నారు..09:00 గంటలకు సాయి డిగ్రీ కళాశాల నుండి 10 కిలోమీటర్లు ప్రయాణం చేసి పాతర్లపల్లి గ్రామానికి చేరుకుని స్థానిక శాసన సభ్యులు నడికుడిటి ఈశ్వరరావుతో కలిసి మూడవ సంతానం ఆడ బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు 50000 రూపాయలు ఆర్ధిక సాయంను అందించి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు..09:30లకు పాతర్లపల్లి నుండి 4కిలోమీటర్లు ప్రయాణం చేసి కొవ్వాడ గ్రామానికి చేరుకుని ఆవు దూడ పంపిణీ కార్యక్రమంలో పాల్గున్నారు..ఉదయం 10 గంటలకు కొవ్వాడ గ్రామం నుండి విజయనగరం అశోక్ బంగ్లాకు 50 కిలోమీటర్లు ప్రయాణం చేసి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గున్నారఅనంతరం మధ్యాహ్నం 03:00 గంటలకు అశోక్ గారి బంగ్లా నుండి 20కిలోమీటర్లు ప్రయాణం చేసి భోగాపురం మండలం సవరవిల్లి గ్రామానికి చేరుకుని మూడవ సంతానం ఆడబిడ్డకు జన్మనిచ్చిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో చెక్కు పంపిణీ కార్యక్రమంలో పాల్గున్నారు..4:00%గావీ% కు సవరవిల్లి గ్రామం నుండి 2కిలోమీటర్లు ప్రయాణం చేసి రావాడ గ్రామానికి చేరుకుని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన 75కేజీల కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గున్నారు... అనంతరం 5గంటలకు విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుని ఆత్మీయులతో కలుసుకున్నారు..అనంతరం 7 గంటలకు ఢిల్లీ కు విమాన ప్రయాణం చేసి 09:45 రాత్రి కు ఢిల్లీ విమానాశ్రయం చేరుకున్నారు..ఢిల్లీ ఎయిర్ పోర్ట్ నుండి వెస్టర్న్ కోర్ట్ లో గల అధికారిక నివాసంకు రాత్రి 12 గంటలకు చేరుకున్నారు..ఇలా నిర్విరామ కార్యక్రమాలు చేయటం, ప్రజలకు అందుబాటులో ఉండటం ఒక్క ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గారికే సాధ్యం


## ప్రజా పిర్యాదులు స్వీకరణ
# కార్యక్రమానికి 79 వినతలు



శ్రీకాకుళం, ఏప్రిల్. 21, మేజర్ న్యూస్.జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమంలో 79 పిర్యాదులు అందాయి. జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు అదనపు ఎస్పీ(అడ్మిన్) కెవి రమణ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, నమోదు మరియు పరిష్కార కార్యక్రమంలో ప్రజల నుంచి 79 పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్స్ ద్వారా తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో అదనపు స్వయంగా అర్జీ దారులుతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలన్నారు.

# దళితులను సాంఘిక బహిష్కరణ

**- స్పందించని ఉపముఖ్యమంత్రి**



లావేరు, రణస్థలం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం మండలం, మల్లాం గ్రామంలో, వెలిచెట్టి జల్లి బాబు ఇంటికి, ఈ నెల 16వ తేదీన పల్లపు సురేష్ అనే దళిత యువకుడు (37) విద్యుత్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మరణించగా, ఆ గ్రామ దళితులంతా కలిసి ఆయన కుటుంబానికి న్యాయం జరిపించమని శాంతియుత ధర్నా చేయగా సి. ఐ. శ్రీవాస్ ఇరు వర్గాలను పిలిచి దళితులకు న్యాయం చేయవలసిందిగా చెప్పిన తర్వాత, ఆ గ్రామంలో ఉన్నటువంటి అగ్ర కులస్తులు అందరూ ఏకమై సమావేశం ఏర్పాటు చేసుకొని, ఈరోజు నుండి దళితులను గ్రామ బహిష్కరణ చేయటం జరిగిందని ఆ గ్రామంలో ఉన్నటువంటి సిరి వ్యాపారస్తులకు తెలియజేసి దళితులకు ఎటువంటి కిరాణా సామాన్లు విక్రయించొద్దని నిర్ణయించిరి, వ్యవసాయ పనులకు కూడా దళితుడు అనే వాడిని పిలవద్దని నిర్ణయించడం జరిగింది, ఆ తరుణంలో ఆర్డిఒ, సీఐ, ఎస్సై, ఆ గ్రామం సందర్శించి పూర్తి వివరాలను తెలుసుకోవడం జరిగింది, అయినప్పటికీ కూడా సమస్య పరిష్కారం కాలేదు.ఉప ముఖ్యమంత్రి వారు మౌనం వహించటం చాలా ఆశ్చర్యకరమైన విషయం, మంత్రివర్యులు తక్షణమే స్పందించి దళితులకు న్యాయం జరిపించవలసిందిగా కోరుచున్నాము, స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాల గడుస్తున్న ఇలాంటి కులవివక్షత ఇంకా కొనసాగడం మన భారతదేశానికి సిగ్గుచేటని, వెంటనే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్పందించి తగు విచారణ జరిపించి దళితులకు న్యాయం చేయవలసిందిగా , శ్రీకాకుళం జిల్లా, జై భీమ్ సేవా సంఘం బుడుమూరు, అధ్యక్షులు డాక్టర్ కుప్పిలి అప్పన్న కోరుచున్నారు.

# మట్టి నమూనా సేకరణతో ఉత్తమ ఫలితాలు




కోటబొమ్మాళి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: రైతులు భూములు నుంచి మట్టినమూనాలు సేకరించడం ద్వారా రైతులకు ఉత్తమ ఫలితాలు అందుతాయని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. భూసార పరీక్షలు చేయడం ద్వారా సరైన ఎరువులు వాడితే పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. ఆయన మట్టినమూనాలు సేకరణలో భాగంగా సోమవారం మండలం సరియాపల్లి గ్రామంలో తస సిబ్బందితో కలిసి భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలు సేకరించారు. రైతులు తమ భూములలో భూసార పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెలమల కామేశ్వరరావు, వీఏఏ ఎస్. ధర్మేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో 2025- 2026 విద్యాసంవత్సర ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్..



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్21 :పాత పట్నంమండల విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు సోమవారం నాడు మండలంలోని అన్ని పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల ప్రవేశాల నిమిత్తం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ మహిళా కళాశాల లో
# స్టూడెంట్ ఔట్రీచ్ కార్యక్రమం"

శ్రీకాకుళం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) నందు "స్టూడెంట్ ఔట్రీచ్ కార్యక్రమం"లో భాగంగా "కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్" వారు కంప్యూటర్ నైపుణ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని ఐదు రోజులపాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సూర్యచంద్రరావు మాట్లాడుతూ- ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులు తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారని, ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ స్టూడెంట్ ఔట్రిచ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మహిళా కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్ విద్యార్థినులు 14-5- 2025 తేదీన స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో "పేరంటల్ కంట్రోల్ యాప్' లపై తల్లిదండ్రులకు కూడా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఇంటర్మీడియట్ విద్యార్థినులతల్లిదండ్రులకు డిజిటల్ భద్రత, పిల్లల ఆన్లైన్ హంగామా నియంత్రణ, ఇంకా పురోగమిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పిల్లల డేటా రక్షణ, మొదలైన అంశాలపై విలువైన సమాచారాన్ని తల్లిదండ్రులకు అందజేశారు .విద్యార్థినులు కంప్యూటర్ బేసిక్స్ ,ఎమ్మెస్ ఆఫీస్ వాడకం ఇంటర్నెట్ సురక్షితంగా వాడడం డిజిటల్ సి మొదలైన అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని డిగ్రీ విద్యార్థుల చేత ప్రాక్టికల్ ప్రదర్శనలు మరియు ఇంటర్యాక్టివ్ సెషన్లతో చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఆసక్తితో పాల్గొనడమే కాకుండా వారు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కృష్ణవేణి తమ సహాయ సహకారాన్ని అందించి విద్యార్థినులను ఉత్సాహపరిచి ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్ అధ్యాపకులు ఐ. శ్రీలక్ష్మి, డాక్టర్ ఎస్ .వాణికుమారి, ఎస్. మాధవిలత, వి .శైలజ మొదలైన అధ్యాపకులు విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి. శంకరనారాయణ ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీమతి ఎస్ .పద్మావతి అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ .కృష్ణారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీల్‌చైర్స్ పంపిణీ



కోటబొమ్మాళి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: స్థానిక భవిత కేంద్రంలో గల ప్రత్యేక అవసరాలు (వికలాంగులు) గల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిచేస్తున్న విల్ చ్కెర్స్‌ను సోమవారం మండల విద్యాశాఖాధికారి ఎల్వీ. ప్రతాప్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. వికలాంగుల్కెన చిన్నారులు కోసం ప్రభుత్వం ప్రత్యేక వైద్యం, విద్యతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని వీటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. గోవిందరావు, ఉపాధ్యాయులు జి. పాపారావు, భవిత కేంద్రం ప్రతినిధులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కాలనీలో అక్రమ నిర్మాణాలు



పద్మనాభం,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్: పద్మనాభం మండలం, కృష్ణా పురం గ్రామంలో పేదవారికి ప్రభుత్వం వారు ఇచ్చిన ఇండ్ల స్థలాలలో లేఔట్ సర్వే నెంబర్ 60/1 లో నకిలీ పత్రాలతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని సోమవారం తహశీల్దార్ కె ఆనం దరా వుకు వినతి పత్రం అందజేశా రు. వివరాలు ఇలా ఉన్నాయి గత ప్రభుత్వంలో కృష్ణాపురం గ్రామంలో సర్వే నంబరు 60/1 లో 275 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. ఈ లేఔట్ లో 54వ నెంబరు పట్టా పొందిన సురాల దుర్గా భవాని సురాల శివన్నారాయణ కు కేటాయించిన స్థలంలో కాకుండా, పట్టా నెంబర్ 276 ను సృష్టించి, గవర్నమెంట్ వారు ఇచ్చిన 1.50 సెం..ల విస్తీర్ణంకు మించి అక్రమ నిర్మాణం చేపట్టారు. కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణం చేపట్టినట్టు కం టుబోతు సత్యవతి అనే స్థానిక మహిళ ప్రజా సమస్యల పరిష్కార వేది కలో సోమవారం మండల తహశీల్దార్ కె ఆనందరావుకు ఫిర్యాదు చేశారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ




అనందపురం ఏప్రిల్21 మేజర్ న్యూస్

పిలలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనికోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు.సోమవారం అనందపురం హైస్కూల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచురించిన పోస్టర్లను ప్రధాన ఉపాధ్యాయులు కేఆర్ కే పట్నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవిధ్యులైన ఉపాధ్యాయులచ్ విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్య తో పాటు ఉచిత భోజనం పాఠ్యపుస్తకాలు దుస్తులు తదితర వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పనకు యుటిఎఫ్ చేస్తున్న సేవలు అభినందియమన్నారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చందక సూరిబాబు,స్వచ్ఛంద సేవకులు కొట్యాడ సత్యమూర్తి ,ఎంపిటిసిలు రమాదేవి, బంటుబి ల్లి అప్పలస్వామి ఉపాధ్యాయులు భాస్కరరావు ముత్యాల నాయుడు,కేజియా, ప్రేమ్ కుమార్, శంకర్రావు, బంగారం తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి:మంత్రి సంధ్యారాణి.



అరకులోయ,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు,అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జి గుమ్మడి.సంధ్యారాణి స్పష్టం చేశారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అనుబంధంగా కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు భవనంను మంత్రి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి.సంధ్యారాణి మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టంతో పాటు అపరిష్కృత సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆమె చెప్పారు.కూటమి ప్రభుత్వ హాయంలోనే గిరిజన ప్రాంతం ప్రగతిపథంలో పయనిస్తుందన్నారు.గిరిజన రైతాంగం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు.గిరిజన ప్రాంతంలో విద్య,తాగు, సాగునీరు తదితర వంటి మౌలిక సదుపాయాలు కూటమి ప్రభుత్వ హయాంలోనే అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ హయంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు శరవేగంగా అమలవుతున్నాయన్నారు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి అన్ని రంగాల్లో కుంటుపడిందన్నారు. బటన్ నొక్కడానికే వైసిపి పాలన పరిమితమైందని ఆమె చెప్పారు. అవసరమైన చోట గిరిజన సహకార సంస్థ భవనాలు నిర్మిస్తామని,ఈ సంస్థలో దళారుల బెడద లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నట్టు ఆమె చెప్పారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో పెను మార్పులు వచ్చాయని, దీంతో విద్యార్థుల మోములో ఆనందం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పథంలో కీలకంగా ముందడుగు వేసిందని ఆమె చెప్పారు. అరకులోయ వంటి గిరిజన ప్రాంతంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసమే అదనపు భవన నిర్మాణాలు చేపట్టామని, ఈ భవనాలే విద్యా ప్రమాణాల మెరుగుకు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. తమ ప్రభుత్వం ఆదివాసి విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రాధాన్యతనిచ్చి అవసరమైన నిధులు కేటాయించిందని ఆమె తెలిపారు.నిరుపయోగంగా ఉన్న విద్యాశాఖ భవనాలను అవసరమైతే మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకు వస్తామని మంత్రి గుమ్మడి. సంధ్యారాణి చెప్పారు.మంత్రి పర్యటనలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్,పాడేరు ఐటీడీఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, గిరిజన సంక్షేమశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎస్.శ్రీనివాసరావు, రాష్ట్ర జిసిసి చైర్మన్,మాజీ మంత్రి కిడారి.శ్రావణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ జోన్ చైర్మన్ ఎస్. దొన్నుదొర,గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వేణుగోపాలరావు,టి డబ్ల్యూ డి ఈ ఈ.సుబ్బారావు, ఏఈలు అభిషేక్,ధ్రువకుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శెట్టి. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భవనకార్మికుల వ్యతిరేక మెమోను రద్దుచేయండి

### భవన కార్మికులు సంఘం డిమాండ్.




కొత్తూరు ఏప్రిల్ 21(మేజర్ న్యూస్) వైసీపీ ప్రభుత్వంలో భవన కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కాకుండా తీసుకు వచ్చిన మెమో (జిఓ )ను ఇంత వరకు రద్దు చేయలేదని, భవన కార్మికుల సంఘం కొత్తూరు మండల శాఖ కన్వీనర్ పనస రమేష్ , చిన్నారావు రాజు, ధనుంజయ డిమాండ్ చేశారు. భవన కార్మికులు సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం వారు ఈవిధంగా అన్నారు. భవన కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డు పునరుద్ధరించి పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరిస్తామని ఎన్నికల మేనిపెస్టో పెట్టిన కూటమి నేతలు అధికారం లోనికి వచ్చి పదకొండు నెలలు కావస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమలు చేయడానికి శ్రద్ధ చూపడం లేదని వారు ఆరోపించారు.ఎన్నికల సమయంలో కార్మిక వర్గానికి హామీలు ఇచ్చి మోసాగించడం అలవాటై పోయిందని సమావేశం లో వారు ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అనుకొంటున్న కార్మికుల నష్టదాయకమైన లేబర్ కోడ్లు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమ పథకాలు అమలు కోసం ఉద్దేశించి వసూలు చేసిన సెస్ నిధులు కార్మికుల సంక్షేమ పథకాలకు ఖర్చు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ లు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో భవన కార్మికులు లక్ష్మణ్, కృష్ణ, శంకర్, సూర్యనారాయణ, ఆనందరావు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గశత శాతం ఉద్యోగాలు ఆదివాసులకే కేటాయించాలి

అరకులోయ,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్:నిరుద్యోగ ఆదివాసుల ఉపాధి కోసం గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని,శత శాతం ఉద్యోగాలు ఆదివాసులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ అరకులోయ మండల కేంద్రంలో సిపిఎం నాయకులు సోమవారం ఆందోళన చేపట్టారు.డీఎస్సీ నోటిఫికేషన్ లో ఆదివాసులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేయడం పట్ల సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద సిపిఎం నాయకులు జెండాలను చేత పట్టుకొని ఆదివాసులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూర్యాలీ నిర్వహించారు.ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సిపిఎం నాయకుడు కిందంగి. రామారావు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ జీవోను తీసుకువచ్చి ఆదివాసులతో నూటికి నూరు శాతం ఉద్యోగాల నియామకాలు చేపడతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీతో ఆదివాసులంతా ఆనందంగా ఉన్న నేపథ్యంలో వారికి మోసం చేయకుండా తక్షణ చర్యలు తీసుకుని ప్రత్యామ్నాయ జీవో విడుదలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కిల్లో.జగన్నాథం, గెమ్మెలి.చిన్నబాబు,పాంగి. రామన్న, సిహెచ్.గురుమూర్తి, పాంగి. నానిబాబు,సిహెచ్. ప్రసాద్,వంజంగి.మదన్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ఆక్రమణలు తొలగించాలి



రావికమతం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రధాన రహదారుల రోడ్డు మార్జిన్ ఆక్రమణలు తొలగించాలని గ్రామానికి చెందిన జి వెంకటరమణ మండల పరిషత్ సూపర్డెంట్ స్వామి ఫిర్యాదు చేశారు. సోమవారం మండల పరిషత్ లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక లో వడ్డాది- నర్సీపట్నం, రహదారి , రాజా వీధిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మార్జిన్ ను వ్యాపారస్తులు ఆక్రమించినందున రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంకటరమణ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ కూడ అంతరాయం కలుగుతుందని వివరించారు.

## గోస్తనీ నదిలో అక్రమ ఇసుక రీచ్ మార్గాలను ధ్వంసం చేసిన రెవెన్యూ అధికారులు



పద్మనాభం,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్ :

పద్మనాభ మండలంలోని కృష్ణాపురం గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామల గోస్తని నది కృష్ణాపురం తీరం వద్ద ఇసుక అక్రమ రీచ్ ల మార్గాలను గుర్తించి విచారణ జరిపి కృష్ణాపురం నుండి ఇతర మార్గాల కు అనుసంధాన మార్గాలు అన్నిటిని కూడా ధ్వంసం చేయడం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ గ్రావెల్, మట్టి, ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

## మామిడిలోవ సమీపాన హైవేపై గుర్తుతెలియని వ్యక్తి మృతి



అనందపురం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్

మండలం లోని మామిడి లోవ సమీపాన నేషనల్ హైవే పైసోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని మృతదేహం చెల్లాచెదరగా ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. అందిన సమాచారం మేరకు సంఘటన స్థలం వద్దకు చేరుకున్న ఆనందపురం పోలీసులు రాత్రి సమయంలో లారీ క్రింద పడి ఉంటుందని,ఎవరిది అన్న విషయంపై పూర్తి దర్యాప్తు చేస్తున్నామని, పిచ్చివాడ లేక ఇంకా ఎవరా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని , శరీర భాగాలను పోస్టుమార్టం నిమిత్తం పంపించామని ఆనందపురం పోలీసులు తెలిపారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికను

## సద్వినియోగం చేసుకోవాలి.

### పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు.



పలాస, ఏప్రిల్21, మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయ భవనంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు కోరారు.పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆస్థి పన్ను పేరు మార్పు,డెత్ సర్టిఫికెట్లు,బర్త్ సర్టిఫికెట్లు పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు వంటి పలు సమస్యలపై మొత్తం 14 దరఖాస్తులు రాగా అందులో డెత్ సర్టిఫికెట్లు కొరకు 5,ఆస్థి పన్ను పేరు మార్పు కొరకు 2, బర్త్ సర్టిఫికెట్ కొరకు 6 మరియు పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్పీడ్ బ్రేకర్ కొరకు 1 దరఖాస్తు అందాయని,ముఖ్యంగా మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల వారు త్రాగునీరు కొరకు మున్సిపల్ కమిషనర్ వారిని నేరుగా సంప్రదించ వచ్చునని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు కోరారు.

## పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు పరిశీలించిన విద్యుత్ శాఖాధికారులు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :

రొయ్యల చెరువుల కోసం పంట పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను మండల విద్యుత్ శాఖ ఏఈ శశిభూషణరావు , జెఇ శివకుమార్ సోమ వారం పరిశీలించారు. " దౌర్జన్యంగా పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు అనే శీర్షిక ఆదివారం "సూర్య " దినపత్రికలో ప్రచురితం కావడంతో విద్యుత్ శా ఖ అధికారులు స్పందించారు. ఆయా రైతులు ,రొయ్యల వ్యాపారితో మాట్లా డారు. ఇరువురు మధ్య అంగీకారం కుదరకపోవడంతో ఆర్డీవో , విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేసి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని విద్యుత్ , సంబంధిత విద్యుత్ శాఖ పనులు నిలుపుదల చేస్తామని ఏఈ శశిభూషణరావు జేఈ శివకుమార్ తెలిపారు. రొయ్యల వ్యాపారికి విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చినట్లుగా తెలిపారు.

## పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు పై ఆర్డీవో కు ఫిర్యాదు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :

మండలంలో నౌపాడ సీతానగరం గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలలో సెగిడి లక్కివలస గ్రామానికి చెందిన రొయ్యల వ్యాపారి శంకర మ హేష్ అనే వ్యక్తి దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాలు వేయించడంతో రైతులు బూరాడ విశ్వ గురు, వాడరేవు గణపతి, అప్పారావు, కూర్మ నాయకులు, చిన్న బాబు సోమవారం టెక్కలి ఆర్డిఓకు పి జి ఆర్ ఎస్ ద్వారా ఫిర్యాదు చేశారు. తమ పొలాలలో దౌర్జన్యంగా స్తంభాలు వేయడమే కాక ప్రశ్నిస్తే చోట చెప్పుకోమని సమాధానం ఇస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.అధికారులు అర్ధరాత్రి పంట పొలాలలో వేశారని, ఈ సమస్యపై స్పందించి సమస్య పరిష్కరించాలని పంట పొలాలలో దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు ఆర్డీవోకు ఫిర్యాదు లో కోరారు.

## పంచాయతీరాజ్ నిధులను కూటమి ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుంది



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 21: ఈ కూటమి ప్రభుత్వ హయాంలో పల్లెలుఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే. అలాంటి గ్రామాలలో అభివృద్ధి, పారి శుధ్య పనులు చేపట్టేందుకు విడుదలవుతున్న నిధులు గ్రామపంచాయతీలకు చేరకుండా పక్కదారి పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా, కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులు కూడా పక్కదారి పట్టించారని పలువురు సర్పంచ్లు ఆరోపిస్తున్నారు గ్రామాల అభివృద్ధి కోసం విడుదలైన నిధులను సైతం పక్కదారి పట్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే పలు సభల్లో సర్పంచులకు తగిన గౌరవం ఇచేస్తున్నామని పదేపదే చెప్తూ స్టేజిలవరకే పరిమితం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో సర్పంచులను పూచిక పుల్లలాగా తీసివేసి ఒక్క రూపాయి కూడా నిధులు పంచాయతీలకు కేటాయించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఆయా స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేయలేదు. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడేస్తోంది అనే చర్చ అధికార వర్గాలో సాగుతోంది. గ్రామ పంచాయతీలు మండల, జిల్లా పరిషత్ల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.1,121.20 కోట్లను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాలుగు నెలలుగా తొక్కిపెట్టింది. గతంలో విమర్శలు వచ్చిన తరువాత తప్ప నిసరై స్థానిక సంస్థలకు అరకొర నిధులు విడుదల చేసింది సర్పంచులకు నిధులు కొరత వలన తాగునీరు, పారిశుధ్యం, గ్రామ అభివృద్ధికి నోచుకోకుండా పోయింది. ఈ కూటమి ప్రభుత్వం కేటాయించాల్సిన నిధులు ఇతర అవసరాలకు వినియోగించుకుంటూ కాలయాపన చేస్తుంది. కనీసం త్రాగునీటి సమస్యలను కూడా తీర్చలేని దీనస్థితిలో ఉంది ఈ కూటమి పాల

## సియం రిలీఫ్ ఫండ్ పత్రాన్ని బాధితురాలికి అందించిన ఎమ్మెల్యే ఎంజిఆర్ ..



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 21:కృష్ణవేణి పొల్లయి వైద్య ఖర్చుల నిమ్మితం 5,00,000/- రూపాయిల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను అందించిన ఎమ్మెల్యే .కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలి,కుటుంబ సభ్యులు...పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలంలో గల బూరగాం గ్రామానికి చెందిన సాయిబొ పొల్లయి భార్య కృష్ణవేణి పొల్లయి మెదడుకు సంభందించిన సమస్యతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్ధిక స్థోమత లేకపోవడంతో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగ ముఖ్యమంత్రి సహాయానిదికి సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేపించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఐదు లక్షలు (5,00,000/-)రూపాయిలు సీఎం రిలీఫ్ ఫండ్)పత్రాలను అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్ధిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సిఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నారు.అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

# ఎమ్మెస్సార్ ప్రసాద్ కు మరో గౌరవం

విశాఖలో విలక్షణ అవార్డు అందుకున్న వి డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్

విశాఖపట్నం: ఏప్రిల్ 21 ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో రెండు దశాబ్దాలకు పైగా తనదైన ముద్ర వేసిన వి డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్ ఎమ్మెస్సార్ ప్రసాద్‌కు మరో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. సోమవారం రాత్రి విశాఖపట్నంలో అన్నమాచార్యుని జయంతిని పురస్కరించుకొని జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి. ప్రభాకర్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ నేతృత్వంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు, ఎమ్మెస్సార్ ప్రసాద్‌కు అవార్డును ప్రదానం చేశారు. ఇటీవలే విజయవాడలో 'సామాజిక స్పృహ – చైతన్యం' అంశంతో ఉగాది పురస్కారం అందుకున్న ప్రసాద్, తక్కువ కాలంలోనే మరోసారి అవార్డు అందుకోవడం పట్ల ఆయన సహచరులు, మీడియా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెస్సార్ ప్రసాద్, "1998లో సింహాచలం నుంచి నా జర్నలిజం ప్రయాణం ప్రారంభమైందని ఈరోజు వరకూ దివ్య ఆశీస్సులతో ముందుకు సాగుతోందన్నారు. తనకు ఎన్నో అవార్డులు లభించినప్పటికీ, ప్రతిసారీ గుర్తించి గౌరవిస్తున్న ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు"



అని పేర్కొన్నారు. మీడియా రంగంలో ఆయనకున్న పట్టుదల, నిబద్ధత ప్రతి జర్నలిస్టుకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు విశేషంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమం సీనియర్ పాత్రికేయులు నేమని హేమసుందర్, పిళ్ళా విజయ్ కుమార్, పూడి శ్రీనివాస్, ఈరోతి ఇశ్వర్ రావు, విశాఖటూడే మహేష్, వి5 రామకృష్ణ, శ్రీలత, మధురవాడ సంతోష్, సూరిబాబు, మదన్, శ్యాం, వంకాయల ప్రభాకర్, చెరుకూరి శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**మండల విద్యాశాఖ అధికారి పెంట సత్యనారాయణ**

మక్కువ, ఏప్రిల్ 22,( మేజర్ న్యూస్) :-

ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య పొందేందుకు ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి పెంట సత్యనారాయణ తెలిపారు. ఇందుకుగాను జిల్లా విద్యాశాఖ అధికారి , అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష అధికారుల ఆదేశాలు , సూచనల మేరకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. సోమవారము నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ విద్యా హక్కు చట్టం 2009 , సెక్షన్ 12 (1) సి ప్రకారం 2025 – 2026 విద్యా సంవత్సరాలగాను అర్హులైన విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ప్రైవేట్ పాఠశాలలో ఈనెల 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు విద్యార్థులు వివరాలు విద్యాశాఖ వెబ్సైట్లో పొందుపరచాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 28 వ తేదీ నుండి మే 15వ తేదీ దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు తెలియజేయడమైందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో గల ప్రతి ప్రైవేట్ పాఠశాలలతో పాటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటవ తరగతిలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల



విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సీబీఎస్సీ , ఐబి సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి మార్చి 31వ తేదీ నాటికి , రాష్ట్ర సిలబస్ పాఠశాలలో ప్రవేశానికి జూన్ ఒకటి నాటికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఐదేళ్లు నిండి ఉండాలని పేర్కొన్నారు. మే 16 నుండి 20 వ తేదీ వరకు ఆయా గ్రామ వార్డు సచివాలయాల్లో నమోదైన డేటా ప్రాప్తి మేరకు ప్రవేశానికి అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి ఎంత సత్యనారాయణ పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థుల వివరాలు మే 21వ తేదీ నుండి 24వ తేదీలో ప్రకటించిన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు అర్హులైన అర్హలైన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరుతున్నారు.

# సన్నద్ధత సమయం ఏది?

**- పోరాట ఫలితమే మెగా డీఎస్సీ ప్రకటన, - ఏఐవైఎఫ్.**

నరసన్నపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్త పోరాటాల ఫలితమే మెగా డీఎస్సీ ప్రకటనని, డీఎస్సీ అభ్యర్థుల కనీస సన్నద్ధతకు సుమారు 90 రోజులు అవసరమని నిపుణులు చెబుతుంటే ప్రభుత్వం 45 రోజులు మాత్రమే సమయం ఇవ్వడం పట్ల ఆశ్చర్య వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆందోళనను అర్థం చేసుకొని డీఎస్సీ కాల వ్యవధిని పెంచాలని,వయోపరిమితి 44 నుంచి 47 సంవత్సరాలకు పెంచాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్ అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాల ఫలితంగా , రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేయడం ద్వారానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సాధ్యమైందని , రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ను అఖిల భారత యువజన సమాఖ్య గా స్వాగతిస్తున్నామని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజాడ యుగంధర్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం క్రాంతి భవన్ లో ఆయన మాట్లాడుతూ నోటిఫికేషన్ కు సంబంధించి భవిష్యత్తులో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో 27 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా 16,347 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులకు తీవ్ర నిరాశకు గురిచేసింది అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డిఎస్సీ గురించి రాష్ట్ర ప్రభుత్వం వాటి ఊసే



ఎత్తడం లేదని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారించాలని కోరారు. జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఆరు సంవత్సరాల్లో నోటిఫికేషన్ విడుదల కాలేదని అభ్యర్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని వయోపరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు పై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అదేవిధంగా పిఈటి పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పరీక్ష గడువు తక్కువ కాలం ఉండటం వలన అభ్యర్థుల ఆందోళన చెందుతున్నారని కనీసం 70 రోజుల నుంచి 90 రోజుల వరకు సమయం ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ మరింత పోరాటానికి శ్రీకారం చుడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, రామోజీ తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి: సులోచనారాణి



**రామభద్రపురం, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** బొబ్బిలి డివిజన్లో రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తహసిల్దార్ ఆకుల సులోచనారాణి తెలిపారు. బొబ్బిలి రెవెన్యూ అసోషియేషన్ బొబ్బిలి డివిజన్ అధ్యక్షురాలుగా రామభద్రపురం తహసిల్దార్ సులోచనారాణి సోమవారం ఎంపికయ్యారు. ఈమె తోపాటు మరో 11 మంది వివిధ కేడర్లలో ఎ న్నికయ్యారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా అధికారుల ద్వారా పరిష్కారం చేస్తానని తెలిపారు. రెవెన్యూ అసోషియేషన్ బొబ్బిలి డివిజన్ అధ్యక్షురాలుగా ఎన్నికైన ఆకుల సులోచనారాణిని రోటరీక్లబ్ జిల్లా చైర్మన్, కారుణ్య ఫౌండేషన్ అధ్యక్షులు జేసి. రాజు సోమవారం రెవెన్యూ కార్యాలయ ఎంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసీల్దార్గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న సులోచనారాణికి ఈ పదవి ఇవ్వడం ఎంతో సముచితమ ని, ఈ పదవితోపాటు రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ఆమె చిత్తశుద్ధితో పనిచేస్తారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, ఏవో సన్యాసిరావు, హౌసింఏ ఇ వెంకటేష్ పాలుగున్నారు

## విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో భవిష్యత్ ప్రణాళికలు చేసుకోవాలి

**రామభద్రపురం, ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని తహసీల్దార్ ఆకుల సులోచనారాణి కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష వారి ఆదేశాల మేరకు ఇంటర్న్షిన్ 2025 పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో కం ప్యూటర్ రంగం ఒక భాగం కావాలని, భవిష్యత్తులో సాఫ్ట్వేర్ కార్యక్రమాలకు అనుగుణంగా ఇప్పటి నుంచే విద్యార్థులు ఐటీ కోర్సులు పూర్తిచేయాలని సూచించారు. ఎంఈవో తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. పదోతరగతి విద్యార్థులు ఐటీ, ఈఎస్ శిక్షణకు 32 మంది ఎంపికైనట్టు తెలిపారు. ఈ కార్యక్రవ ఎంలో ప్రధానోపాధ్యాయులు కే. కామేశ్వరరావు, ఒకేషనల్ టీచర్స్ కిరణ్ కుమార్, ప్రమీల, ఉపాధ్యాయులు డోకల రఘురాంనాయుడు, ఎం.నాగభూషణరావు, ప్రభాకరరరావు, కె.దాలినాయ డు, ఎస్.శ్రీనివాసరావు, మురళీధరరావులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి



**రామభద్రపురం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్లు రత్నకుమారి, కృష్ణకుమారిలు కోరారు. మండలంలోని ఆరికతోట సెక్టార్ పరిధిలోని సోంపురం అంగన్వాడీ సెంటర్లో పోషకాహార పక్షోత్సవాలలో భాగంగా పోషణ పక్కావడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెయ్యి రోజుల సంరక్షణ గురించి పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం గురించి వివరించారు. అలాగే తల్లులు ఒబిసిటీని ఎలా తగ్గించ ఎకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సెక్రటరీ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# బంటు దాసు భూ అక్రమణలపైవిచారణ జరపాలి

## మర్రపు పోలినాయుడు, గ్రామస్తులు సవాల్




పార్వతీపురం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :
సమాజంలో ప్రజా సంఘాలకు మరింత ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థకు ప్రజల్లో నమ్మకంతో పాటు మంచి వ్యవస్థలుగా గుర్తింపు ఉందని ఇప్పుడిప్పుడే కొంతమంది స్వార్థపరుల నిర్వాకం మూలంగా వాటిపై ఆ నమ్మకం సన్నగిల్లుతుందని వ్యక్తిగత స్వార్థంతో వ్యవస్థలను వాడుకొని లబ్ధి పొందుతున్న కొంతమంది స్వార్థపరుల చర్యల మూలంగా ఆయా వ్యవస్థలు మసకబారుతున్నాయని అందులో భాగంగానే పార్వతీపురం మండలం అడ్డాపుశీల పంచాయితీ పరిధిలో ఆదివారం చోటు చేసుకున్న సంఘటన ఆ పరిస్థితికి నిదర్శనంగా నిలిచిందని పంచాయతీ పరిధిలోని బంటువాని వలస గ్రామంవాసి మర్రపు పోలినాయుడు మరి కొంతమంది గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట విచారం వ్యక్తం చేశారు. మల్లాపూర్ నాయుడు తన ఇంటికి ఆనుకొని 11 సెంట్లు ఖాళీ స్థలం పునరావాస గ్రామంలో ఆలయ నిర్మాణానికి ఇతర సామాజిక అవసరాలకు కేటాయించబడగా అప్పటి పునరావాస పోరాట నాయకుల ముసుగులో పంచాయతీ మాజీ సర్పంచ్ బంటు దాసు అక్రమంగా ఆక్రమించుకొని అనుభవిస్తూ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం ఎదుట విలేకరులతో సంబంధిత అంశంపై పలు వివరాలు తెలియజేస్తూ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికకు ప్రభుత్వం పరంగా చేపట్టాల్సిన చర్యల కోసం వినతి పత్రాన్ని నిజానిజాల నివేదికను గ్రామస్తులతో కలిసి సమర్పించారు. విలేకరుల సమావేశంలో ఇదే విషయమై సదరు బంటు దాసు వ్యక్తికి ఇప్పటికీ తన ఆధీనంలో ఉన్న స్థలం రెవెన్యూ శాఖకు సంబంధించినది అంటూ రెవెన్యూ సిబ్బంది ఈనెల 10వ తేదీన నోటీసులు ఇచ్చారని అయితే సిపిఎం పెద్దలు నిజాన్ని దాచిపెట్టి వక్ర భాష్యం చెబుతూ ఆందోళన చేయడం వారి విజ్ఞతకే విడిచిపెడుతున్నానని పట్టాలు ఇతరత్రాలపై బహిరంగ చర్చకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ప్రజా సంఘాలు సిపిఎం పార్టీ నాయకులు అందుకు సిద్ధమైతే ముందుకు రావాలని సవాల్ విసిరారు. నాయకులు ఆరోపిస్తున్నట్లు రెవెన్యూ పోలీసు యంత్రాంగం సంబంధిత బాధిత ఆస్తిపై దౌర్జన్యం చేయలేదని నిబంధనల మేరకు చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటే అవాకులు చవాకులు పలికి వ్యక్తిగత అంశాలను వ్యవస్థ గతంగా తయారు చేస్తూ మసిపూసి మారేడు కాయ చేసి ఆందోళన చేపట్టి మిగిలిన పునరావాస కుటుంబాలను తప్పుదోవ పట్టిస్తూ రోడ్డు ఎక్కించారని ఇది ఏమాత్రం సమంజసం కాదని నిజానిజాలు అధికారులు వెలికి తీసి అసలు అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..వ్యక్తిగత ఫిర్యాదుకు ఎమ్మెల్యేకు సంబంధం ఏంటి...?. తాను పునరావాస గ్రామంలో జరిగిన అన్యాయంపై మాజీ సర్పంచ్ బంటు దాసు అక్రమార్గములపై అధికారులకు ఫిర్యాదు చేసి వారు స్పందించి చట్టపరంగా ఆక్రములను తొలగిస్తే ఆ నెపంతో పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మీదకు నెట్టి బురద జల్లడం ఎంతవరకు సమంజసమని కాదున్నారు. పక్కదారు పట్టించి పబ్బం గడుపుకోవాలని ప్రజా సంఘాలు సిపిఎం పార్టీ ప్రయత్నం చేయడం బాధాకరమని అన్నారు. చేతనైతే తన ఫిర్యాదు పై న్యాయబద్ధంగా నిబంధనల మేరకు ముందుకు పోవాలి కాని మధ్యలో ఎమ్మెల్యేను దూర్చి ఆ స్థాయిలో లబ్ధి పొందాలనుకోవడం అవివేకమని ఈ అంశానికి ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికకు వినతి పత్రాన్ని అందజేసి సమస్యను వివరించారు. అందులో భాగంగా బంటు దాసు అదే రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 65 లో 2.5 ఎకరాల గడ్డ పోరంబోకు భూమి ఆక్రమించుకొని ఇటుక బట్టి ఇతర వాణిజ్య సముదాయాలు నిర్మించుకొని ధనార్జన చేస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి గ్రామంలో వాతావరణం కాలుష్యానికి కారణమయ్యారని మాజీ సర్పంచ్ దాసు అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వినతిపత్రంలో పేర్కొన్నారుు

# జనసేనపార్టీ ముఖ్య నాయకులు ఆత్మీయ సమావేశం

**ప్రజలపక్షాన నిలబడి కూటమి నాయకులు తప్పు చేసిన నిలదీస్తాం.**



పార్వతీపురం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ : పార్వతిపురం జనసేన పార్టీ నాయకులు ఈరోజు ఆత్మీయ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో ప్రతిఒక్కరి బాధ్యతలు మరియు హక్కుల గురించి చర్చించుకున్నారు. నియోజకవర్గంలో పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఉన్న సమస్యలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కలిసికట్టుగా ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం అని, మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాలయాపన చేస్తున్న ప్రభుత్వ అధికారుల పనితీరును పార్వతీపురం శాసన సభ్యులు దృష్టికి తీసుకొని వెళ్లి వారికి బాధ్యతలు గుర్తు చేస్తాం అని అన్నారు. అలాగే ప్రజలపక్షాన నిలబడి కూటమి నాయకులు తప్పు చేసిన నిలదీస్తాం అని ప్రజలపక్షాన నిలబడి కూటమి నాయకులు తప్పు చేసిన నిలదీస్తాం అని కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో పార్వతీపురం జనసేనపార్టీ సీనియర్ నాయకులు అందరు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరం.

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 21:ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న తీరు మార్చుకోవాలి....వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి .. వైయస్ఆర్ గా ప్రసిద్ధి చెందిన వైయస్ రాజశేఖర రెడ్డి, కాంగ్రెస్ కురువృద్ధుడు, 2004 నుండి 2009 వరకు అప్పటి అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి మరియు వైయస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రి. వైఎస్ రాజశేఖర రెడ్డి మరణించిన తర్వాత కూడా, ఆయన ప్రజలలో ప్రజాదరణ పొందిన వ్యక్తి. ప్రజలకు ఎన్నో మంచి పథకాలు తెచ్చి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారంటే ఏమనుకోవాలి.శ్రీకాకుళం రూరల్ మండలం బైరి గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై వైఎస్ఆర్సీపీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ ఘటన పై వెంటనే పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

ఇలాంటి దుశ్చర్యలుకు పాలపడిన వారు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తు ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.మీకేమైనా రాజకీయ కక్షలు ఉంటే ధైర్యంగా ఎదుర్కొండి అంతేగాని పిరికి వాళ్ళ మాదిరిగా విగ్రహాల ధ్వంసం చేయడం ఏంటి ఈ కూటమి గవర్నమెంట్ వచ్చిన తర్వాత అనేక విగ్రహాల ధ్వంసం చేయడం జరిగింది మీరు ధైర్యంగా ముందుకు వచ్చి ఎదుర్కోలేక ఇటు విగ్రహాలు ధ్వంసం చేయడం పద్ధతి కాదని హెచ్చరించారు.

# ప్రైవేటు పాఠశాలలన్నీ విధిగా సి ఎస్ ఈ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ఎంఈఓ తలుపులు**



రావికమతం ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: మండలంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలన్నీ సి ఎస్ ఈ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంఈఓ తలుపులు సోమవారం తెలిపారు. ఇ నేల 21 నుంచి 26 లోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ప్రైవేట్ పాఠశాలన్ని 25 శాతం సీట్లు బిపిఎల్ కుటుంబాల కు ఇవ్వాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతిలో విద్యార్థులు చేర్పించేందుకు ఆసక్తిగల తల్లిదండ్రులు ఈనెల 28 నుంచి మే 15 వరకు సి ఎస్ ఈ పోర్టల్ లో విద్యార్థి వివరాలు నమోదు చేయాలని చెప్పారు. ఈ పోర్టల్ నమోదైన విద్యార్థుల అర్హత మే 16న నిర్ధారణ చేస్తామన్నారు. నిర్ధారణ అయిన విద్యార్థులు కు మే 21న లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ విద్యార్థులు జూన్ 2 న ఎంపిక కాబడిన పాఠశాలలో చేరవచ్చని ఎంఈఓ తెలిపారు. ఈ విద్యార్థులు ఏడాదికి 6వేల 500 రూపాయలు సంబంధిత పాఠశాల యజమానియానికి చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు

# లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలు



కశింకోట, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్బీ
కశింకోట సెంటర్లో ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టిన ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి. అదృష్టవాసాత్తు మృతు నుండి తప్పించుకున్నాడు. కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు అందించిన వివరాల ప్రకారం కేరళ నుండి లారీలో లోడ్ ఎత్తుకొని లారీ డ్రైవర్ ముత్తుజం పాలని ఒరిస్సా వెళుతుండగా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ముందు వెళ్తున్న కంటైనర్ లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ ముత్తుజంపాలని లారీ క్యాబిన్లో చిక్కుకొని నాన్న నరకయాతన అనుభవించాడు. రెండు కాళ్లు చిక్కుకు పోయి కుడి కాలికి రక్త గాయాలయ్యాయి. కశింకోట ఎస్సై పి మనోజ్ కుమార్, రైటర్ సూర్యారావు, సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకొని లారీ క్యాబిన్లో చిక్కుకున్న లారీ డ్రైవర్ ముత్తుజంపాలనేని స్థానికుల సాయంతో బయటకు తీసి వైద్యం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిగా తరలించారు. సిఐ స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ దేవత ఇప్పల పోలమ్మ తల్లి మొదటి పూజలో ఎమ్మెల్యే



పార్వతీపురం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :పార్వతీపురం గ్రామ దేవత శ్రీ ఇప్పల పోలమ్మ తల్లి పండుగ మొదటి రోజు ఉత్సవంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం రాత్రి పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయచంద్ర ఇప్పల పోలమ్మతల్లి మొదటి పూజలో పాల్గొని అమ్మవారిని కొలిచారు. ఈ సందర్భంగా పద్మశ్రీ థియేటర్ నుంచి రెడ్డి వీధి ఇప్పల పోలమ్మ తల్లి గుడి వరకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మేళతాల ధ్వనులు , మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర అమ్మవారి ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.